నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తీవ్రవాదుల కాల్పుల్లో పోలీసు మృతి.. అటాక్ చేసిన టెర్రరిస్టులు

న్యూఢిల్లీ, మే 24:శ్రీనగర్‌లోని సౌరా ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఇవ్వాల (మంగళవారం) జమ్మూకశ్మీర్ పోలీసు? చనిపోయారు. కాగా, అతను జమ్మూ కాశ్మీర్ పోలీసు సైఫుల్లా ఖాద్రీగా గుర్తించారు. ఈ ఘటనలో అతని ఏడేళ్ల కుమార్తె కూడా గాయపడింది. ఒక్కసారిగా ఉగ్రవాదులు అటాక్? చేసి కాల్పులు జరపడంతో ముందు ఖాద్రీ కూతురుకు గాయాలయ్యాయి. ఆమె చేతికి బుల్లెట్ గాయాలు కాగా, ప్రస్తుతం చికిత్స పొందుతోంది.

హైదరాబాద్ బుధవారం 25-5-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 235 పేజీలు:4 వెల: రూ.1/-

రచ్చబండ పేరిట రేవంత్ రెడ్డి రాజకీయాలు మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, మే 24:తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రచ్చబండ పేరిట రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీఆర్ఎస్ఎల్పీలో మంత్రి మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. రైతులను మోసం చేసిన పార్టీ.. నేడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్‌ది రచ్చబండ కాదు.. లుచ్చా బండ.. బట్టేబాజ్ బండ అని విమర్శించారు. రేవంత్ ఏ పార్టీలో ఉంటే మటాష్ అని ఎద్దేవా చేశారు. ఆయన ఏ పార్టీలో కూడా ఎక్కువ కాలం పని చేయరు. రేపోమాపో రేవంత్ బీజేపీలో చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు.

రేవంత్ బ్లాక్ మెయిల్ చేశాడు..

టీడీపీలో ఉన్నప్పుడు తనను రేవంత్ రెడ్డి 24 గంటలూ బ్లాక్ మెయిల్ చేశారని మల్లారెడ్డి గుర్తు చేశారు. ఎంపీగా గెలిచిన తర్వాత కూడా బ్లాక్ మెయిల్ ఆపలేదని పేర్కొన్నారు. పైసలు ఇస్తావా.. లేదంటే కాలేజీలు మూసివేయించాలా? అని తనను బెదిరించారని మల్లారెడ్డి తెలిపారు. అందర్నీ బ్లాక్ మెయిల్ చేసే అలవాటున్న రేవంత్ రేపు రాహుల్ గాంధీని కూడా బ్లాక్ మెయిల్ చేస్తారని చెప్పారు. తాను పాలు అమ్మి, కష్టపడి ఆస్తులు సంపాదించాను.. మరి రేవంత్ ఏ పని చేసి ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించాడు? అని ప్రశ్నించారు.

రేవంత్ కూతురి వివాహానికి డబ్బులు ఎవరు ఇచ్చారో ఆయన చెప్పాలని మంత్రి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఆయన బిడ్డ పెళ్లికి తాను డబ్బులు ఇచ్చానని మల్లారెడ్డి తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి సాక్షిగా తాను డబ్బులు ఇవ్వలేదని రేవంత్ ప్రమాణం చేస్తారా? అని సవాల్ విసిరారు. రేవంత్ ది అంతా సినీ ఫక్కీ రాజకీయమని మండిపడ్డారు.

పుతిన్‌ను కలవాలనుకుంటున్నా: జెలెన్‌స్కీ

దావోస్, మే 24: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలవాలనుకుంటున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వీడియో లింక్ ద్వారా జెలెన్‌స్కీ ప్రసంగించారు. రష్యాతో చర్చలు నిర్వహించడం కష్టసాధ్యంగా మారుతున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు.

ఉక్రెయిన్‌లో సాధారణ పౌరులను టార్గెట్ చేయడం వల్ల రష్యాతో సంప్రదింపులు అసాధ్యం అవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ యుద్ధం అంతం చేయాలంటే అది రష్యా అధ్యక్షుడితోనే సాధ్యమని, ఆయన వ్యక్తిగతంగా చర్చల్లో పాల్గొనకుండా దీనిపై నిర్ణయం తీసుకోలేమని జెలెన్‌స్కీ అన్నారు. కీవ్ సమీపంలో సామూహిక ఖనన ప్రదేశాలు వెలుగులోకి వస్తున్నా కొద్దీ రష్యాతో శాంతి చర్చలను నిర్వహించడం కష్టంగా మారుతున్నట్లు ఆయన అన్నారు.

రష్యాకు చెందిన అధికారులు చర్చలకు ఎవరూ అవసరం లేదని, ఆ దేశ అధ్యక్షుడే కీలకమని జెలెన్‌స్కీ తెలిపారు.యుద్ధాన్ని ఆపడమే ముఖ్యం అనుకుంటే, అప్పుడు ఆ మీటింగ్ టేబుల్‌పై పుతిన్ ఉండాలని జెలెన్‌స్కీ అన్నారు.

భారత తపాలా శాఖలో ఏజెంట్ల నియామకం

హైదరాబాద్, మే 24: భారతీయ తపాలా శాఖ వారు కమిషన్ ఆధారంగా తపాలా జీవిత భీమా, గ్రామీణ తపాలా జీవిత భీమా పాలసీలు సేకరించడానికీ ఏజెంట్లను నియమిస్తున్నారు. 10వ తరగతి పాస్ అయ్యి 18 నుండి 50 సంవత్సరాల మధ్య ఉన్న నిరుద్యోగ యువత, మాజీ జీవిత సలహాదారులు, ఏదైనా బీమా కంపెనీ మాజీ ఏజెంట్లు, మాజీ సైనిక ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు.., హైదరాబాద్ సిటీ ప్రాంతంలో ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు. ఆసక్తి కలిగినవారు మీ దరఖాస్తులను సికింద్రాబాద్ డివిజనల్ ఆఫీస్, గాంధీనగర్ కు 2022, జూన్ 10వ తేదీ లోపు పంపగలరు. ఎంపిక చేసిన అభ్యర్థులు తేదీ 2022, జూన్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు సంబంధిత సర్టిఫికెట్స్ తో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సికింద్రాబాద్ తపాలా సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ కె. సంతోష్ నేత గారు తెలియజేయడమైంది.

ఏజెంటుగా నియమితులైనవారు, సెక్యూరిటి డిపాజిట్ రూ. 5000/- చెల్లించాల్సి ఉంటుంది. మరిన్నివివరాలకు మీ సమీపంలో ఉన్నా తపాలా కార్యాలయము లేదా సికింద్రాబాద్ డివిషనల్ ఆఫీస్, గాంధీనగర్ ను సంప్రదించగలరు.

చరిత్రలో నేటినిజం



ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీపై దావోస్‌లో చర్చించిన కేటీఆర్

హైదరాబాద్, మే 24:దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐ ఆన్ ద స్ట్రీట్: మేనేజింగ్ ట్రస్ట్ ఇన్ ద పబ్లిక్ స్క్వేర్ అన్న అంశంపై జరిగిన చర్చలో మంత్రి కేటీఆర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానమైన ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వాడకంపై ఉన్న సవాళ్ల అంశాన్ని మంత్రి కేటీఆర్ తన మాటల్లో ప్రస్తావించారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వాడకంపై ప్రజల విశ్వాసాన్ని జయించాల్సి ఉందని ఆయన అన్నారు. ఫేషియల్ డేటా వినియోగం విషయంలో ప్రభుత్వం నిష్పక్షతపాతంగా వ్యవహరిస్తుందని అన్నారు. అవసరం అయితే తప్పా పౌరులపై నిఘా ఉండదన్నారు.

ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగంలో ఉన్న అవరోధాలను అధిగమించేందుకు ప్రభుత్వ వ్యవస్థల మధ్య ఉన్న నియంత్రిత అధికారాలను గుర్తించాలన్నారు. పార్లమెంటరీ పద్ధతిలో ఆ ప్రభుత్వ సంస్థలకు చాలా పారదర్శకంగా అధికారాలను అప్పగించాలన్న అభిప్రాయాన్ని మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు. ఫేషియల్ రికగ్నిషన్ వల్ల భౌతిక వనరులపై ఆధారపడడం తగ్గిందని, నేరస్తులతో పాటు తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడంలో ఈ టెక్నాలజీ వల్ల సమయం తగ్గిందని మంత్రి తెలిపారు. సరైన ఫేషియల్ రికగ్నిషన్ రెగ్యులేటరీ వ్యవస్థతో పోలీసులకు, పౌరులకు అవసరమైన పనులను సులువు చేయవచ్చు అని మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు.

ప్రతీ జిల్లాలో రేడియోలజీ ల్యాబ్ : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, మే 24: రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 33 రేడియోలజీ ల్యాబ్ కేంద్రాలు అందుబాటులోకి తెస్తున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్నీ రకాల వైద్య పరీక్షలు పేదలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సిద్దిపేట జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రేడియోలజీ హబ్‌ను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రోజాశర్మ, వైస్ చైర్మన్ కనకరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్, డీఎంహెచ్‌వో కాశీనాథ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు ప్రతి జిల్లా ఆస్పత్రిలో టీ డయాగ్నోస్టిక్ హబ్, రేడియోలజీ హబ్ ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రతి పీహెచ్‌సీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వచ్చే వారికి 134 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తాం. ఈసీజీ, 2డీ ఈకో, ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్, మెమెగ్రఫీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామ న్నారు. గతంలో వివిధ పరీక్షల కోసం ప్రభుత్వ వైద్యులు.. ప్రయివేటు ల్యాబ్‌లకు పంపేవారు.. కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తున్న టీ డయాగ్నోస్టిక్ హబ్, రేడియోలజీ ల్యాబ్‌లను ప్రజలు వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

బయో వ్యర్థాల నిబంధనలు కఠినంగా అమలు చేయాలి : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, మే 24:జీవ వ్యర్థాల వల్ల జరిగే అనర్థాల నుంచి ప్రజలు, ఇతర జీవరాసులను రక్షించేందుకు నిబంధనలు కఠినంగా అమలు చేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

మంగళవారం అరణ్య భవన్‌లో జల, వాయు, శబ్ద కాలుష్య నియంత్రణ- నివారణ, బయో మెడికల్ వేస్టేజ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, నదీ జలాల కాలుష్య నియంత్రకు తీసుకుంటున్న చర్యలపై మంత్రి కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అన్ని రకాల కాలుష్య కారకాలు, నియంత్రణకు పీసీబీ తీసుకుంటున్న చర్యలను పీసీబీ సభ్య కార్యదర్శి నీతూకుమారి ప్రసాద్ మంత్రికి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో 11 కామన్ బయోమెడికల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ కేంద్రాల్లో జీవ వైద్య (బయో మెడికల్) వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్నామని వెల్లడించారు.

దేశంలోనే తొలి సారిగా తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బయో వ్యర్థాలను తరలించే వాహనాలను జీపీఎస్‌తో అనుసంధానం చేసినట్లు వివరించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సీఎం ఆశయానికి అనుగుణంగా కాలుష్య నియంత్రణకు అధికారులు పనిచేయాలన్నారు. పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు.

పరిశ్రమల నుంచి వ్యర్థ జలాల శుద్ధి కోసం ఏర్పాటు చేసిన ప్లాంట్ల నిర్వహణ, పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని, కాలుష్యకారక పరిశ్రమల పట్ల కఠినంగా వ్యవహరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పర్యావరణాన్ని కాపాడేలా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూలై 2022 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేదం అమలు కానుందని నగరాలు, పట్టణాల్లో కాలుష్యం, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

రాష్ట్రంలో ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్ల (ఎస్‌టిపి) లో ఘన, ద్రవరూప వ్యర్థాలను శాస్త్రీయంగా శుద్ధి చేయాలని, కొత్తగా మరికొన్ని ఎస్‌టిపిలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దానికి అనుగుణంగా డీపీఆర్ తయారు చేయాలన్నారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) మురళీధర్,సీఈ రఘు, తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులతో కేదార్‌నాథ్‌లో భక్తులకు ఇబ్బందులు

డెహ్రాడూన్, మే 24: కేదార్‌నాథ్‌లో చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొండ ప్రాంతాల్లో పలు చోట్ల వర్షం, హిమపాతం కురుస్తుండడంతో చలితీవ్రత పెరుగుతున్నది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతల్లో భారీగా తేడాలుంటున్నాయి. రాంబాడ నుంచి రుద్రపాయింట్ వరకు నాలుగు కిలోమీటర్ల కాలినడక మార్గంలోనూ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ మార్గం ఓపెన్ చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు 28 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో 27 మందికి గుండెపోటు వచ్చింది. సముద్రమట్టానికి 11750 అడుగులో ఉన్న కేదార్‌నాథ్ మూడు వైపులా భారీ మంచుకొండలున్నాయి.

గౌరీకుండ్ వైపు లోయ ఉంటుంది. ప్రస్తుతం కేదార్‌నాథ్‌లో వాతావరణ పరిస్థితులు భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మే 6న యాత్ర మొదలైన నాటి నుంచి వాతావరణ పరిస్థితులు దిగజారుతూ వస్తున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 20-24 గంటల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

ఒక్కసారిగా 2నుంచి3 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులుతీరగా.. వర్షంలో తడిసిముద్దవుతున్నారు. పొగమంచు కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో నొప్పి, కళ్లు తిరగడం సమస్యలతో బాధపడుతున్నట్లు పలువురు భక్తులు పేర్కొన్నారు. ఇవే సమస్యలు పలువురు ప్రాణాలు కోల్పోయారు.

గౌరీకుండ్ - కేదార్‌నాథ్ మార్గంలో రాంబాడ నుంచి రుద్రపాయింట్ మధ్య నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఇబ్బందులకు గురి చేస్తున్నది. మందాకిని నదికి ఇరువైపులా ఎత్తైన పర్వతాలు ఉండడంతో ఈ ప్రాంతం పూర్తిగా 'వీ' ఆకారంలో లోయ ఉంటుంది. దీంతో ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుంది. దీంతో ఊపిరి తీసుకోవడం కష్టతరంగా మారుతుంది. పలు సమయాల్లో ప్రాణాం తకంగా మారుతోంది. ఈ క్రమంలో సోన్ ప్రయాగ్‌లో 50 ఏళ్లు పైబడిన వ్యక్తుల ందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షల్లో ఫిట్ కానీ పక్షంలో సదరు వ్యక్తి సొంత పూచీకత్తుపై మాత్రమే అనుమతిస్తున్నారు.

ఈనెల 26న హైదరాబాద్‌ను మరియు చెన్నైను సందర్శించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ నెల 26వ తేదీ నాడు హైదరాబాద్ ను మరియు చెన్నై ని సందర్శించనున్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బి) హైదరాబాద్ కు 20 సంవత్సరాలు పూర్తి అయినందుకు గుర్తుగా గురువారం మధ్యాహ్నం 2 గంటల వేళ కు ఏర్పాటైన ఒక కార్యక్రమం లో ప్రధాన మంత్రి పాలుపంచుకొని, 2022వ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ (పిజిపి) కు సంబంధించిన స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇంచుమించు గా సాయంత్రం 5:45 గంటల కు ప్రధాన మంత్రి చెన్నై లోని జెఎల్ఎన్ ఇండోర్ స్టేడియమ్ లో ఏర్పాటైన ఒక కార్యక్రమం లో పాల్గొని 31,400 కోట్ల రూపాయల విలువైన 11 ప్రాజెక్టుల లో కొన్నిటికి శంకుస్థాపన చేసి, మరికొన్ని పథకాల ను దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి కి ప్రోత్సాహాన్ని ఇచ్చే దిశ లోను, సంధానాన్ని పెంపొందిస్తూను, మరి అదే విధం గా ఆ ప్రాంతం లో జీవన సౌలభ్యాని కి ఒక ఉత్తేజాన్ని ఇచ్చేటట్లుగానూ రూపొందించినటువంటి 31,400 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన 11 ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి చెన్నై లో శంకుస్థాపన చేయడం/దేశ ప్రజల కు అంకితం చేయడం చేస్తారు. ఈ ప్రాజెక్టులు ఆ ప్రాంతం లో సామాజిక- ఆర్థిక సమృద్ధి ని చెప్పుకోదగిన రీతి లో మెరుగు పరచడం లో సహాయకారి అవుతాయి. అనేక రంగాల లో పరివర్తన పూర్వక ప్రభావాన్ని ప్రసరింపచేస్తాయి; అంతేకాక, ఉద్యోగావకాశాల ను కూడా ఏర్పరచడం లో కూడాను దోహదపడనున్నాయి.

చెన్నై లో, ప్రధాన మంత్రి 2900 కోట్ల రూపాయల కు పైగా విలువైన అయిదు ప్రాజెక్టుల ను దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు.

500 కోట్ల రూపాయల కు పైగా ప్రాజెక్టు వ్యయం తో నిర్మించిన 75 కి.మీ. పొడవైన మదురై - తేని (రైల్ వే గేజ్ కన్వర్షన్ ప్రాజెక్ట్) ఆ ప్రాంతం లో పర్యటన కు దన్ను గా ఉంటుంది. 590 కోట్ల రూపాయల కు పైగా ప్రాజెక్టు వ్యయం తో తాంబరమ్-చెంగల్ పట్టు ల మధ్య నిర్మించిన 30 30 కి.మీ. పొడవైన మూడో రైల్ వే లైను మరిన్ని సబ్ అర్బన్ సర్వీసుల ను నడపడాని కి తోడ్పడుతుంది.

తద్వారా ప్రయాణికుల కు మరిన్ని ఐచ్ఛికాలు అందుబాటులోకి వస్తాయి. వారికి సౌకర్యం కూడా పెరగనుంది.

ఇటిబిపిఎన్ఎమ్ టి సహజవాయు సరఫరా సంబంధి గొట్టపు మార్గం లో సుమారు 850 కోట్ల రూపాయల ప్రాజెక్టు వ్యయం తో నిర్మించిన 115 కిలో మీటర్ ల పొడవైన ఎణ్నూర్-చెంగల్ పట్టు సెక్షను ను మరియు 910 కోట్ల రూపాయల ప్రాజెక్టు వ్యయం తో నిర్మాణం జరిగిన 271 కిలో మీటర్ ల పొడవైన తిరువళ్ళూర్-బెంగళూరు సెక్షను లు తమిళ నాడు , కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ లలో పరిశ్రమల కే కాక వినియోగదారుల కు కూడా ను సహజ వాయువు సరఫరా కు దోహదపడనుంది.

ఇదే కార్యక్రమం లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన- అర్బన్ లో భాగం గా, 116 కోట్ల రూపాయల వ్యయం తో లైట్ హౌస్ ప్రాజెక్టు-చెన్నై లో భాగం గా నిర్మాణం జరిగిన 1152 గృహాల కు ప్రారంభోత్సవం సైతం జరుగనుంది.ప్రధాన మంత్రి 28,500 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో నిర్మాణం జరిగే ఆరు ప్రాజెక్టుల కు శంకుస్థాపన కూడా చేయనున్నారు.

వీటి లో 262 కి.మీ. పొడవైన బెంగళూరు- చెన్నై ఎక్స్ ప్రెస్ వే ను 14,870 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో నిర్మించడం జరుగుతుంది. ఈ ఎక్స్ ప్రెస్ వే కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తమిళ నాడు ల గుండా సాగుతుంది. ఇది బెంగళూరు కు మరియు చెన్నై కు మధ్య ప్రయాణ కాలాన్ని 2- 3 గంటల మేర కు తగ్గించడం లో సహాయకారి కానుంది. చెన్నై పోర్టు ను మదురవోయల్ తో (ఎన్ హెచ్-4) కలిపేందుకు ఉద్దేశించినటువంటి 4 దోవల డబల్ డెకర్ ఎలివేటెడ్ రోడ్డు ను 5850 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో నిర్మించడం జరుగుతుంది. దీని పొడవు దాదాపు గా 21 కిలో మీటర్ లు ఉంటుంది.

ఈ రహదారి వల్ల సరకుల రవాణా వాహనాలు రోజు లో ఇరవై నాలుగు గంటలూ ఎటువంటి అంతరాయం లేకుండా చెన్నై పోర్టు కు చేరుకొంటూ ఉండేందుకు వెసలుబాటు కలుగుతుంది. సుమారు 3870 కోట్ల రూపాయ ల వ్యయం తో నిర్మాణం లో ఉన్న ఎన్ హెచ్-844 లోని 94 కి.మీ. పొడవైన 4 దోవ ల నెరలూరు టు ధర్మపురి సెక్కను మరియు సుమారు 720 కోట్ల రూపాయల వ్యయం తో ఎన్ హెచ్-227 లోని మిన్ సూరుట్టి టు చిదంబరమ్ సెక్కను తాలూకు పేవ్ డ్ శోల్డర్స్ ను కలిగివుండే 2 దోవ ల మార్గాలు ఆ ప్రాంతం లో నిరాఘాట సంధానాన్ని అందుబాటులోకి తీసుకురాగలుగుతాయి.

అయిదు రైల్ వే స్టేషన్ ల కు పునర్ వికాసానికి కూడా ఇదే కార్యక్రమం లో భాగం గా శంకు స్థాపన లు చేయనున్నారు. ఆ అయిదు రైల్ వే స్టేషన్ లు చెన్నై ఎగ్మూర్, రామేశ్వరం, మదురై, కాట్ పాడి, కన్యాకుమారి. ఈ ప్రాజెక్టు ను 1800 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు తో పూర్తి చేయడం జరుగుతుంది. ప్రయాణికుల కు అధునిక సదుపాయాల ను సమకూర్చడం ద్వారా సౌకర్యాన్ని పెంపొందింపచేసే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టు ను చేపట్టడం జరుగుతోంది.

నీటిపారుదల ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచాలి : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, మే 24: నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పురోగతిపై అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మంగళవారం అరణ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్యాకేజీ 27, 28, సదర్‌మాట్ బ్యారేజీ, చెక్ డ్యామ్ నిర్మాణాలు, చెరువుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.

గతేడాది కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాల్లో 110 చెరువులు, కుంటలకు గండ్లుపడ్డాయని, వాటి పునరుద్ధరణ పనులు ఎంత వరకు వచ్చాయని మంత్రి ఆరా తీశారు. ఇప్పటికి 28 చెరువులు, కుంటల పునరుద్ధరణ పనులు పూర్తి అయ్యాయి, మిగతా పనులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ..సాధ్యమైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేసి పంటలకు సాగునీరు అందేలా చూడాలన్నారు.

ప్రస్తుతం 150 కోట్లతో 25 చెక్ డ్యాం (నిర్మల్ జిల్లాలో 23, మంచిర్యాల జిల్లా జన్నారం పరిధిలో 2)ల నిర్మాణానికి ఎస్టిమేట్స్ సిద్ధం చేసి టెండర్లు వేయాలని మంత్రి ఆదేశించారు. ప్యాకేజీ-27 ద్వారా జూలై లోగా చెరువులకు నీళ్లు అందించేలా నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సదర్మాట్ బ్యారేజ్ గేట్ల బిగింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్యాకేజీ- 28 లో కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో పాత టెండర్లను రద్దు చేసి, కొత్తగా టెండర్లు చేపట్టే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ముధోల్ నియోజకవర్గంలోని గుండెగాం ముంపు సమస్యను త్వరగా పరిష్కరించాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ..వెంటనే పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) మురళీధర్, ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ సీఈ ఎన్, వెంకటేశ్వర్లు, ఎస్ఈ సుశీల్ కుమార్, ఈఈ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

దావోస్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసిన మహారాష్ట్ర టూరిజం శాఖ మంత్రి ఆదిత్య థాకరే

న్యూఢిల్లీ, మే 24:దావోస్ (స్విట్జర్లాండ్)లో జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక సదస్సు-2022' సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను మహారాష్ట్ర టూరిజం శాఖ మంత్రి ఆదిత్య థాకరే తెలంగాణ పెవిలియన్‌లో మంగళవారం కలిశారు. తెలంగాణ, మహారాష్ట్ర కలిసి పనిచేసేందుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఐటీ, లైఫ్ సైన్సెస్, ఫార్మాలాంటి రంగాల్లో సాధిస్తున్న పురోగతి పైన చేపట్టిన కార్యక్రమాలపై ఆదిత్య థాకరే ఆసక్తి చూపించారు.

తెలంగాణ సర్కారు పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన హరితహారం, మున్సిపల్, పంచాయతీ చట్టాల్లో 10 శాతం నిధులను గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించడంలాంటి కీలకమైన సంస్కరణలను ఆదిత్య థాకరేకు కేటీఆర్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలపై మరింత అధ్యయనం చేసేందుకు హైదరాబాద్ వస్తానని ఆదిత్య థాకరే తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో పట్టణాభివృద్ధిలో చేపట్టిన పలు అంశాల పైన మంత్రి కేటీఆర్‌కు ఆదిత్య థాకరే వివరాలు అందించారు. పరస్పరం కలిసి పని చేసినప్పుడు రాష్ట్రాలు బలోపేతం అవుతాయని, తద్వారా బలమైన దేశం రూపొందుతుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

థైరాయిడ్ రుగ్మతలు ప్రమాదకరం

(25 మే 'ప్రపంచ థైరాయిడ్ దినం' సందర్భంగా)

25 మే 1965న ఏర్పడిన 'యూరోపియన్ థైరాయిడ్ అసోసియేషన్'కు గుర్తుగా ప్రతి ఏటా 25 మే రోజున 'ప్రపంచ థైరాయిడ్ దినం' నిర్వహిస్తూ, థైరాయిడ్ రుగ్మతలకు గల కారణాలను, నివారణ మార్గాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించుట జరుగుతున్నది. 25 నుంచి 31 మే వరకు ప్రతి ఏట 'అంతర్జాతీయ థైరాయిడ్ అవగాహన వారం' కూడా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 'ప్రపంచ థైరాయిడ్ దినం-2022' నినాదంగా 'ఇట్ ఈజ్ నాట్ యు. ఇట్ ఈజ్ యువర్ థైరాయిడ్' అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. 25 మే 2008 నుండి ప్రారంభమైన ప్రపంచ థైరాయిడ్ దినం వేదికగా థైరాయిడ్ రుగ్మతలు, జాగ్రత్తల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రసార మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమ వేదికలు, సభలు, సమావేశాలు, చర్చలు, విద్యాలయాల్లో పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు.

సీతాకోక చిలుక ఆకారంలో ఉన్న థైరాయిడ్ వినాళ గ్రంథి మానవ మెడ కింది భాగంలో ఉంటుంది. ఎండోక్రైన్ వ్యవస్థలో భాగమైన థైరాయిడ్ గ్రంథిలో రెండు రెక్కల్లాంటి ఆకారాలను 'లోబ్స్' అని, వాటిని కలిపే కణజాలాన్ని 'థైరాయిడ్ ఇస్తుమస్' అని అంటారు. శరీరంలో జరిగే జీవక్రియలను నియంత్రించే టి4 (థైరాక్సిన్), టి3 (ట్రైఅయొడోథైరోనిన్) మరియు పెప్టైడ్ హార్మోన్ అనబడే కాల్సిటోనిన్ హార్మోన్లను స్రవిస్తుంది. థైరాయిడ్ హార్మోన్లతో సక్రమ జీవ క్రియ రేటు, గుండె పనితనం, మహిళల్లో రుతు చక్ర నియంత్రణ, కండర మరియు జీర్ణ క్రియ విధులు, మెదడు అభివృద్ధి, ఎముకల పటిష్టత, ప్రోటీన్ సంశ్లేషణం, పిల్లల శారీరక అభివృద్ధి లాంటి ముఖ్య విధులను నిర్వహిస్తాయి. మెదడు కింది భాగాన ఉన్న పిట్యుటరీ గ్లాండ్ స్రవించే 'థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, టియస్‌హెచ్ కారణంగా థైరాయిడ్ క్రియాశీలత ఆధారపడి ఉంటుంది. థైరాయిడ్ హార్మోన్లు అవసరం కన్న అధికంగా లేదా తక్కువగా స్రవించడం వల్ల పలు రుగ్మతలు కలుగుతాయి. అయోడిన్ లోపంతో థైరాయిడ్ వాపు (థైరాయిడిటిస్), గాయిటర్ (థైరాయిడ్ ఎన్లార్జిమెఎట్), థైరాయిడ్ నోడ్యూల్స్, కాన్సరస్ ట్యూమర్, థైరాయిడ్ సర్జరీ, జెనెటిక్ ప్రీడిస్పోజిషన్, ఆటోఇమ్యున్ గ్రేవ్స్ డిసీజ్, కాంజెనిటల్ సమస్యలు, థైరాయిడ్ స్టార్మ్ లాంటివి థైరాయిడ్ రుగ్మతలకు కారణం అవుతాయి. థైరాయిడ్ గ్రంథి అతి చురుకుగా పని చేసినపుడు 'హైపర్ థైరాయిడిజమ్' రుగ్మత కలిగి చేమట పట్టడం, ఆందోళనలు, రుతుస్రావం తగ్గడం, ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. థైరాయిడ్ గ్రంథి చురుకుదనం అతిగా తగ్గితే 'హైపోథైరాయిడిజమ్' రుగ్మత కలిగి బరువు తగ్గడం, ఒత్తిడి పెరగడం, అతిగా రుతుస్రావం లాంటి వ్యాధి లక్షణాలు కలుగుతాయి.

భారత దేశ జనాభాలో 42 మిలియన్ల ప్రజలు థైరాయిడ్ రుగ్మతలతో బాధ పడుతున్నారు. థైరాయిడ్ రుగ్మతల్లో హైపర్ థైరాయిడిజమ్, హైపో థైరాయిడిజమ్, గాయిటర్, థైరాయిడ్ కాన్సర్, థైరాయిడిటిస్ లాంటి రుగ్మతలు ముఖ్యమైనవి. థైరాయిడ్ రుగ్మత ఉందని తెలియని ప్రజలు కూడా అసంఖ్యాకంగా ఉండటం విచారకరం. ఉత్తర భారతంలో హైపో థైరాయిడిజమ్ రుగ్మత అధికంగా బయట పడుతున్నది. ప్రతి 8 ముందు మహిళల్లో ఒకరికి థైరాయిడ్ సమస్య టియస్‌హెచ్ ఉందని అంచనా. అయోడిన్ లోపం వల్ల గాయిటర్ వ్యాధి 200 మిలియన్ ప్రజల్లో ఉందని తేలింది. థైరాయిడ్ సంబంధ వ్యాధి నిర్ధారణకు టి3, టి4 మరియు టియస్‌హెచ్ హార్మోన్ల స్థాయిని నిర్ధారిస్తారు. కాల్సిటోనిన్ స్థాయిని బట్టి థైరాయిడ్ కాన్సర్‌ను నిర్ణయిస్తారు. థైరాయిడ్ రుగ్మతలకు చికిత్సలుగా థైరాయిడ్ సర్జరీ, మెడికేషన్, రేడియోఆక్టివ్ అయోడిన్, రేడియోషన్, హార్మోన్ పిల్స్, రీకాంబినంట్ హూమన్ టియస్‌హెచ్ విధానాలను వాడతారు. థైరాయిడ్ సమస్యలకు విరుగుడుగా ప్రోటీన్, కాల్సియమ్, అయోడిన్, మెగ్నీసియం, విటమిన్ల ఆహారాన్ని తీసుకునేలా జీవనశైలిని అలవర్చుకోవాలి. అయోడిన్ లోపం ప్రధాన కారణంగా గుర్తించి థైరాయిడ్ సమస్యలకు పిల్లలు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సముద్ర ఆహారం, పాల ఉత్పత్తులు, అయొడైజ్డ్ ఉప్పు లాంటివి థైరాయిడ్ గ్రంథికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయి. సులభంగా నివారించగల థైరాయిడ్ రుగ్మతల పట్ల లోతైన అవగాహన కలిగి, తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ, ఆరోగ్యకర థైరాయిడ్ వినాళ గ్రంథిని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షల ప్రారంభం..!

సంగారెడ్డి, మే 24 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో సోమవారం నాడు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

సోమవారం నిర్వహించిన ప్రథమ భాష పరీక్ష కు 22,555 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 22,346 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 99.07 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. 209 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు వెల్లడించారు.

అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంగారెడ్డిలోని కరుణ హై స్కూల్ ఎ మరియు బి సెంటర్లను, అదనపు కలెక్టర్ రాజర్షి షా కొండాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ పరీక్షా కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు 34 కేంద్రాలను, జిల్లా విద్యాధికారి సంగారెడ్డి ,నంది కంది , సదాశివపేట ప్రాంతాలలోని 10 పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించినట్లు పేర్కొన్నారు.

ఉద్యోగ సాధనలో కఠోర శ్రమ తప్పదు-డిఎస్పీ బాలాజీ.

సంగారెడ్డి మే 24 (నేటి నిజం ప్రతినిధి) జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ ఆదేశానుసారం ఉచిత శిక్షణలో భాగంగా శిక్షణ పొందుతున్న యస్.ఐ మరియు కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు సోమవారం నాడు పోలీసు కళ్యాణ మండపం సంగారెడ్డి లో వారాంతపు పరీక్ష నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా డిఎస్పీ బాలాజీ మాట్లాడుతూ ఈ గ్రాండ్ టెస్ట్ కు శిక్షణ అభ్యర్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు అన్నారు. ఇదే విధంగా ప్రతివారాంతంలో నిర్వహించే గ్రాండ్ టెస్ట్ కు అభ్యర్థులందరు తప్పకుండా హాజరై తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవలని సూచించారు. ఈ టెస్ట్ లు నిర్వహించడం వలన అభ్యర్థులు తమ సామర్థ్యాలను అంచనా వేసుకొని, ఇంకా మంచి ఫలితాలు పొందేందుకు ఈ గ్రాండ్ టెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని తెలియజేసారు.

ఉద్యోగం సాధిస్తామన్న ధ్రుడసంకల్పంతో చదవాలన్నారు. ఉద్యోగ సాధనలో కఠోర శ్రమ తప్పదన్నారు. ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.

ఈ గ్రాండ్ టెస్ట్ నిర్వహణలో సంగారెడ్డి టౌన్ సి.ఐ రమేష్ గారు, యస్. ఐ మురళి గారు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

భారతదేశానికి మరియు జపాన్‌కు మధ్య చైతన్యభరిత సంబంధాలపై ఒక లేఖ ను రాసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 24:"భారతదేశానికి మరియు జపాన్ కు మధ్య గల చైతన్యభరిత సంబంధాల ను గురించి ఒక లేఖ ను రాశాను. శాంతి కోసం, స్థిరత్వం కోసం మరియు సమృద్ధి కోసం ఏర్పడిన భాగస్వామ్యం మనది. 70 గౌరవశాలి సంవత్సరాల ను పూర్తి చేసుకొన్న మన విశిష్టమైనటువంటి మైత్రి తాలూకు ఈ యాత్ర ను మరింత బలపరచడం కోసం కూడా నేను తరలివస్తున్నాను.

"కోవిడ్ అనంతర కాలం లోని ప్రపంచం లో భారతదేశం-జపాన్ సన్నిహిత సహకారం ముఖ్యమైంది గా ఉంది. మన దేశాలు ప్రజాస్వామిక విలువల కు దృఢం గా కట్టుబడి ఉన్నాయి. మనం ఉభయులం స్థిరమైనటువంటి మరియు సురక్షితమైనటువంటి ఇండో-పసిఫిక్ రీజియన్ కు ముఖ్య స్తంభాలు గా ఉన్నాం. మనం అనేక బహుపక్షీయ వేదికల లో కూడాను కలసి పని చేస్తుండడం నాకు సంతోషాన్ని కలిగిస్తోంది."

"గుజరాత్ ముఖ్యమంత్రి గా నేను పని చేస్తున్న రోజుల నుంచే జపాన్ ప్రజల తో క్రమం తప్పక భేటీ అవుతూ ఉండే అవకాశం నాకు దక్కుతూ వచ్చింది. అభివృద్ధి ప్రయాణం లో జపాన్ వేసిన అడుగులు ఎప్పటికీ ప్రశంసనీయంగా ఉంటున్నాయి. జపాన్ మౌలిక సదుపాయాల కల్పన, సాంకేతిక విజ్ఞానం, నూతన ఆవిష్కరణ లు, స్టార్ట్-అప్స్ సహా మరెన్నో కీలక రంగాల లో భారతదేశం తో కలసి భాగస్వామ్యాన్ని అందిస్తున్నది." అని పేర్కొన్నారు.

సుజుకీ మోటర్ కార్పొరేషన్ సీనియర్ సలహాదారు శ్రీ ఒసాము సుజుకీ తో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 24:"ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సుజుకీ మోటర్ కార్పొరేషన్ సీనియర్ సలహాదారు శ్రీ ఒసాము సుజుకీ తో టోక్యో లో ఈ రోజు న సమావేశమయ్యారు. ఈ సమావేశం కొనసాగిన క్రమం లో, భారతదేశం లో శ్రీ సుజుకీ అందించిన సహకారాన్ని మరియు తోడ్పాటు ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, భారతదేశం లో మోటారు వాహనాల పరిశ్రమ లో సుజుకీ మోటర్స్ పోషించిన పరివర్తనకారి పాత్ర ను ప్రశంసించారు. ఆటోమొబైల్ మరియు కంపోనంట్ రంగం లో ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహకాల (పిఎల్ఐ) పథకం లో భాగం గా ఆమోదం తెలియజేసిన దరఖాస్తుదారు కంపెనీల లో సుజుకీ మోటర్ గుజరాత్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ లు ఉండడం పట్ల వారు హర్షాన్ని వ్యక్తం చేశారు.వారు నిలకడతనంతో కూడినటువంటి వృద్ధి లక్ష్యాన్ని సాధించడం కోసం రిసైక్లింగ్ సెంటర్స్ తో పాటు గా ఎలక్ట్రిక్ వెహికల్స్ మరియు బాటరీ ల కై ఉత్పత్తి సదుపాయాల ను ఏర్పాటు చేయడం సహా భారతదేశం లో ఉన్న పెట్టుబడి అవకాశాలను గురించి సైతం సమాలోచనలు జరిపారు. వారు జపాన్-ఇండియా ఇన్ స్టిట్యూట్స్ ఆఫ్ మేన్యుఫాక్చరింగ్ (జెఐఎమ్) మరియు జాపనీస్ ఎండోడ్ కోర్సెజ్ (జెఇసి) మాధ్యమం ద్వారా నైపుణ్యాభివృద్ధి సహా భారతదేశం లో స్థానిక నూతన ఆవిష్కరణ వ్యవస్థ ను నిర్మించడానికి సంబంధించిన వ్యూహాల ను గురించి కూడా చర్చించారు.

సాఫ్ట్ బ్యాంక్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టరు మరియు వ్యవస్థాపకుడు శ్రీ మాసాయోశీ సోన్ తో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సాఫ్ట్ బ్యాంక్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టరు మరియు వ్యవస్థాపకుడు శ్రీ మాసాయోశీ సోన్ తో టోక్యో లో ఈ రోజు (23 మే 2022) న సమావేశమయ్యారు. వారు భారతదేశం యొక్క స్టార్ట్-అప్ రంగం లో సాఫ్ట్ బ్యాంక్ పాత్ర ను ప్రధాన మంత్రి ప్రశంసించారు. భారతదేశం లో సాంకేతిక విజ్ఞానం, శక్తి మరియు ఆర్థిక వంటి కీలక రంగాల లో సాఫ్ట్ బ్యాంక్ యొక్క భావి భాగస్వామ్యాన్ని గురించి చర్చించారు.

ఇండో-పేసిఫిక్ ఇకానామిక్ ఫ్రేమ్ వర్క్ ఫార్ ప్రాస్ పెరిటీ (ఐపిఇఎఫ్) ను ప్రారంభించడానికి ఏర్పాటైన కార్యక్రమం లో ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ టోక్యో లో ఈ రోజు న ఇండో-పేసిఫిక్ ఇకానామిక్ ఫ్రేమ్ వర్క్ ఫార్ ప్రాస్ పెరిటీ (ఐపిఇఫ్) ని ఏర్పాటు చేయడాని కి సంబంధించిన చర్చల ను ప్రారంభించేందుకు నిర్వహించిన ఒక కార్యక్రమం లో పాలుపంచుకొన్నారు. ఈ కార్యక్రమం లో యుఎస్ఎ అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ ఆర్. బైడెన్, జపాన్ ప్రధాని శ్రీ కిశిదా ఫుమియో కూడా పాల్గొన్నారు. వారితో పాటు ఇతర భాగస్వామ్య దేశాలు అయినటువంటి ఆస్ట్రేలియా, బ్రునెయి, ఇండోనేశియా, కొరియా గణతంత్రం, మలేశియా, న్యూజీలేండ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలేండ్ ఇంకా వియత్ నామ్ ల నేతలు కూడాను వర్చువల్ మాధ్యమం ద్వారా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

ఐపిఇఎఫ్ కు సంబంధించినటువంటి కీలకమైన అంశాల ను గురించి ప్రముఖం గా ప్రస్తావించే ఒక సంయుక్త ప్రకటన ను జారీ చేయడం జరిగింది.

ఇండో-పేసిఫిక్ రీజియన్ లో ప్రతిఘాతుకత్వాన్ని, స్థిరత్వాన్ని, సమగ్రత ను, ఆర్థిక వృద్ధి ని, నిష్పాక్షికత్వాన్ని మరియు ప్రతిస్పర్ధాత్మకత ను పెంపొందింపచేసే ఉద్దేశ్యం తో ప్రాతినిధ్య దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని బలపరచాలి అనేది ఐపిఇఎఫ్ కోరుకొంటోంది.ప్రారంభ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఐపిఇఎఫ్ తాలూకు ప్రకటన ఇండో-పేసిఫిక్ రీజియన్ ను ప్రపంచ ఆర్థిక ప్రగతి కి చోదక శక్తి గా తీర్చిదిద్దడాని కి లక్షించినటువంటి ఒక సామూహిక ఆకాంక్ష యొక్క ప్రకటన అని పేర్కొన్నారు. భారతదేశం ఇండో-పేసిఫిక్ రీజియన్ లో చారిత్రికం గా వ్యాపారపరమైన రాక పోకల కు ఒక కేంద్రం గా ఉండింది. మరి గుజరాత్ లోని లోథల్ లో ప్రపంచం లో కెల్లా అత్యంత పాతది అయినటువంటి వాణిజ్య ప్రధానమైన ఓడరేవు నెలకొంది. ఇండో-పేసిఫిక్ ప్రాంతం లో ఎదురయ్యే ఆర్థిక సవాళ్ళ కు తట్టుకొని నిలవడం కోసం ఉమ్మడి మరియు సృజనాత్మక పరిష్కారాల ను వెదకాలని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు.

అన్ని వర్గాల ను కలుపుకొని పోయేటటువంటి మరియు ఆటు పోటుల కు తట్టుకొని నిలువగలిగేటటువంటి ఐపిఇఎఫ్ కోసం అన్ని ఇండో-పేసిఫిక్ దేశాల తో కలసి పని చేయాలని భారతదేశం కంకణం కట్టుకొందనే అభిప్రాయాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు. ఐఇపిఎఫ్ ప్రతిఘాతుకత్వం తో కూడిన సరఫరా వ్యవస్థ కు 3 'టి' ల (3 ం'బ) పునాది అవసరం అని ఆయన నొక్కి చెప్పారు. ట్రస్ట్ (విశ్వాసం), ట్రాన్స్ పరెన్సీ (పారదర్శకత్వం) మరియు టైమ్ లీ నెస్ (సమయబద్ధత) అనేవే ఆ మూడు 'టి' లు అని వివరించారు.ఒక స్వతంత్రంమైనటువంటి, తెరచి ఉంచినటువంటి, అన్ని వర్గాల కు స్థానం ఉండేటటువంటి ఇండో-పసిఫిక్ ప్రాంతం భారతదేశం యొక్క ఆకాంక్ష గా ఉంది. మరి ఇతర భాగస్వామ్య దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని గాఢతరం గా మలచడం కోసం నిరంతర వృద్ధి , శాంతి మరియు సమృద్ధి కీలకం అని భారతదేశం విశ్వసిస్తోంది. ఐపిఇఎఫ్ లో భాగం గా భాగస్వామ్య దేశాల కు సహకరించడాని కి ఈ ప్రాంతం లో ప్రాంతీయ, ఆర్థిక సంధానం, ఏకీకరణ మరియు వ్యాపారం, ఇంకా పెట్టుబడుల కు ప్రోత్సాహాన్ని ఇచ్చే దిశ లో కృషి చేయాలని అభిలషిస్తోంది.

ఐపిఇఎఫ్ ను ఏర్పాటు చేయడం కోసం ఈ రోజు న మొదలైన ప్రక్రియ తో పాటు గా భాగస్వామ్య దేశాల ఆర్థిక సహకారాన్ని బలపరచుకోవడం మరియు ఉమ్మడి లక్ష్యాల ను సాధించే విషక్ష్ లో ప్రత్యేక దృష్టి సారిస్తూ, చర్చల ను మొదలు పెట్టడం జరుగుతుంది.

జెనీవాలోని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన వరల్డ్ హెల్త్ అసెంబ్లీ 75వ సదస్సులో ప్రసంగించిన కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, మే 24:ప్రపంచ స్థాయిలో సుస్థిరమైన ఆరోగ్య వ్యవస్థ నిర్మాణానికి భారతదేశం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, రసాయన, ఎరువుల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రకటించారు. జెనీవాలోని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన వరల్డ్ హెల్త్ అసెంబ్లీ 75వ సదస్సులో డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రసంగించారు. సదస్సులో మాట్లాడిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రపంచ ఆరోగ్య సంస్థను మరింత బలోపేతం చేయాల్సి ఉందని అన్నారు. "భారత ప్రధాని సూచించిన విధంగా వ్యాక్సిన్‌లు మరియు ఔషధాలు అందరికీ అందుబాటులోకి వచ్చేందుకు వ్యాక్సిన్‌లు మరియు వైద్య చికిత్సల ఆమోదం కోసం అనుసరిస్తున్న ఆమోదం ప్రక్రియను క్రమబద్ధీకరించి, ప్రపంచ స్థాయిలో ఆరోగ్య భద్రత కల్పించేందుకు అవసరమైన వ్యవస్థ నిర్మాణం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ చర్యలు తీసుకోవాలి" అని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు బాధ్యతాయుతమైన సభ్య దేశంగా భారతదేశం పూర్తి సహాయ సహకారాలు అందించి కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

''శాంతి లేకుండా స్థిరమైన అభివృద్ధి,సార్వత్రిక ఆరోగ్యం, శ్రేయస్సు ఉండదు. ఈ సంవత్సరం శాంతి మరియు ఆరోగ్యాన్ని కలిపే ఇతివృత్తంగా ఆమోదించడం సమయానుకూలంగా, సంబంధితంగా ఉంది" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

ఇటీవల భారతదేశంలో అన్ని రకాల కారణాల వల్ల భారతదేశంలో సంభవించిన మరణాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల చేపట్టిన అధ్యయనం పట్ల సమావేశంలో భారత్ ఆశ్చర్యం వ్యక్తం చేసి అభ్యంతరం తెలిపింది. ఈ అంశంలో భారతదేశం చట్టబద్ధమైన సంస్థ ప్రచురించిన దేశ నిర్దిష్ట ప్రామాణిక సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోలేదని భారత్ పేర్కొంది. మరణాల గణనపై ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుసరించిన విధానం, పద్ధతిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అన్ని రాష్ట్రాలకు చెందిన ఆరోగ్య మంత్రిత్వ శాఖలు సభ్యులుగా ఉన్న సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఏకగ్రీవంగా ఆమోదించిన అసంతృప్తి తీర్మానాన్ని సదస్సు దృష్టికి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తీసుకుని వచ్చారు.

శాంతి మరియు ఆరోగ్యాన్ని కలిపే ఈ సంవత్సరం ఇతివృతం సమయానుకూలంగా, సంబంధితమైన అంశంగా ఉంది. శాంతి లేకుండా స్థిరమైన అభివృద్ధి, సార్వత్రిక ఆరోగ్యం, శ్రేయస్సు లభించవని భారతదేశం విశ్వసిస్తోంది.

లక్ష్యం మరియు ఫలితాల ఆధారిత పద్ధతిలో అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన పాత్ర పోషిస్తుందని భారతదేశం దృఢంగా విశ్వసిస్తోంది. సమకాలీన వాస్తవాల ఆధారంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యాల మేరకు పని చేసేలా చూసే అంశంలో సమిష్టి ప్రయత్నాలు జరగాలి, సభ్య దేశాల ఆకాంక్షలను ప్రతిబింబించేలా, సభ్య దేశాల పర్యవేక్షణలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పనిచేసేలా చూసేందుకు భారతదేశం ఎల్లప్పుడూ నిర్మాణాత్మక సహకారాన్ని అందిస్తోంది.

అయితే, ఇటీవల భారతదేశం మరణాల సంఖ్యను ఎక్కువగా చూపిస్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక భారతదేశానికి ఆశ్చర్యం కలిగించి ఆందోళనకు గురిచే శాయి. దీనిపై భారతదేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. భారతదేశంలో చట్టబద్ధమైన సంస్థ ప్రచురించిన దేశ నిర్దిష్ట ప్రామాణికమైన సమాచారాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిగణనలోకి తీసుకోలేదు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 263 ప్రకారం భారతదేశంలో అన్ని రాష్ట్రాల ఆరోగ్య మంత్రుల ప్రాతినిధ్య సంస్థగా ఏర్పాటైన సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఈ అంశంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుసరించిన విధానం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ అంశంపై తమ అభ్యంతరాలు, అసంతృప్తిని తెలియజేయాలని తీర్మానంలో నన్ను కోరారు.

ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ నిర్మాణంలో ప్రపంచ ఆరొగ్య సంస్థ వ్యవహారాలు కేంద్రీకృతంగా జరగాల్సి ఉంటుంది. దీనికోసం దశలవారీగా ప్రపంచ ఆరోగ్య సంస్థకు సభ్య దేశాలు అందిస్తున్న సహకారాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. అయితే అది జవాబుదారీతనం, డబ్బు కోసం విలువ మరియు సభ్య దేశాలతో కలిసి పనిచేసే అంశాలకు అనుసంధానించబడి జరగాలి.

మేధో సంపత్తి కి సంబంధించిన అంశాలతో సహా వైద్యపరమైన అన్ని అంశాలు, తక్కువ ఖర్చుతో పరిశోధన , సాంకేతికత బదిలీ, ప్రాంతీయ ఉత్పాదక సామర్థ్యాలు పెంపు లాంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని భారతదేశం కోరుతోంది. ప్రతి ఒక్కరికి వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావాలని భారతదేశం ప్రధాన లక్ష్యం.

టీకాలు మరియు ఔషధాలు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూసేందుకు ప్రపంచ వ్యాప్త వ్యవస్థ అభివృద్ధి చెందాలని భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ భావిస్తున్నారు. వ్యాక్సిన్‌లు మరియు ఔషధాలు అందరికీ అందుబాటులోకి వచ్చేందుకు వ్యాక్సిన్‌లు మరియు వైద్య చికిత్సల ఆమోదం కోసం అనుసరిస్తున్న ఆమోదం ప్రక్రియను క్రమబద్ధీకరించి, ప్రపంచ స్థాయిలో ఆరోగ్య భద్రత కల్పించేందుకు అవసరమైన వ్యవస్థ నిర్మాణం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ చర్యలు తీసుకోవాలి. ప్రపంచ స్థాయిలో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు భారతదేశం పూర్తి సహాయ సహకారాలు అందించి కీలక పాత్ర పోషించడానికి బాధ్యతాయుతమైన సభ్య దేశంగా సిద్ధంగా ఉంది.

ఫాస్ట్ రిటైలింగ్ కంపెనీ లిమిటెడ్ యొక్క చైర్ మన్, ప్రెసిడెంట్ మరియు సిఇఒ శ్రీ తదాశీ యానాయి తో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ యూనీక్లో కు మాతృ సంస్థ అయినటువంటి ఫాస్ట్ రిటేలింగ్ కంపెనీ లిమిటెడ్ చైర్ మన్, ప్రెసిడెంట్ మరియు సిఇఒ శ్రీ తదాశీ యానాయి తో టోక్యో లో ఈ రోజు న సమావేశమయ్యారు. ఈ సమావేశం లో వారు భారతదేశం లో శరవేగం గా వృద్ధి చెందుతున్న వస్త్రాల మరియు దుస్తుల బజారు మరియు భారతదేశం లో టెక్స్ టైల్ ప్రాజెక్టు ల కోసం తీసుకు వచ్చినటువంటి ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహకం (పిఎల్ఐ) పథకం లో భాగం గా అందివస్తున్న పెట్టుబడి అవకాశాల పై చర్చించారు. వారు పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పన్నుల విధానం మరియు శ్రమబలం రంగాలు సహా భారతదేశం లో విదేశీ పెట్టుబడిదారుల కు వ్యాపారాన్ని చేయడం లో సౌలభ్యాని కి సంబంధించినటువంటి వివిధ సంస్కరణల ను గురించి కూడా చర్చించారు.

వస్త్రాల ఉత్పత్తి కి ఒక ప్రముఖ కేంద్రం గా మారాలని భారతదేశం తలపెట్టిన యాత్ర లో, మరీ ముఖ్యం గా టెక్స్ టైల్ మేన్యుఫాక్చరింగ్ లో సాంకేతిక విజ్ఞానం ఉపయోగం లో యూనీక్లో మరింత ఎక్కువ భాగస్వామ్యాన్ని వహించాలి అంటూ ప్రధాన మంత్రి ఆహ్వానం పలికారు. వస్త్ర రంగాన్ని మరింత గా పటిష్ట పరచడం లక్ష్యం గా ప్రారంభించినటువంటి పిఎమ్-మిత్ర పథకం లో కూడాను పాలుపంచుకోవలసిం ది గా కూడాను యూనీక్లో ను ప్రధాన మంత్రి ఆహ్వానించారు.

ఎన్ఇసి కార్పొరేషన్ చైర్ మన్ డాక్టర్ నొబుహిరొ ఎండో తో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 24ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎన్ఇసి కార్పొరేషన్ చైర్ మన్ డాక్టర్ నోబుహిరో ఎండో తో టోక్యో లో ఈ రోజు న సమావేశమయ్యారు. భారతదేశం యొక్క టెలికమ్యూనికేషన్ రంగం లో ఎన్ఇసి పోషించినటువంటి పాత్ర ను, ప్రత్యేకించి చెన్నై- అండమాన్ ఉ నికోబార్ దీవులు (సిఎఎన్ఐ) మరియు కోచి-లక్షద్వీప్ దీవుల (కెఎల్ఐ) కి సంబంధించిన ఒఎఫ్ సి ప్రాజెక్టుల లో ఎన్ఇసి యొక్క పాత్ర ను ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహకం (పిఎల్ఐ) పథకం లో భాగం పెట్టుబడి కి ఉన్నటువంటి అవకాశాల ను గురించి కూడా ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు.భారతదేశం లో పారిశ్రామిక అభివృద్ధి, పన్నుల విధానం, శ్రమ రంగం సహా భారతదేశం లో వ్యాపారం చేయడాన్ని సులభతరం గా తీర్చిదిద్దడం కోసం అమలులోకి తీసుకువస్తున్నటువంటి వివిధ సంస్కరణల ను గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు డాక్టర్ నోబుహిరో ఎండో లు చర్చించారు. ఇరువురు నేత లు నూతన సాంకేతి

పేదింటి కుటుంబానికి పెద్దదిక్కు సీఎం కేసీఆర్:జడ్పీటీసీ మ్యాకల రవి

–ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో 35 కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



రాజన్న సిరిసిల్ల, మే 24:(నేటినిజం ప్రతినిధి):పేదింటి కుటుంబాలకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబు అండగా ఉన్నారని జడ్పీటీసీ మ్యాకల రవి అన్నారు.మంగళవారం వేములవాడ అర్బన్ మండలంలోని 9 గ్రామాల లబ్ధిదారులకు,వారి ఇంటికి వెళ్లి కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మ్యాకల రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ఎం వస్తదన్న ప్రతిపక్ష నాయకులు ఒక్కసారి కళ్ళుతెరచి ,టీఆరెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూడాలని అన్నారు. ప్రతి పేదింటి కుటుంబానికి పెద్ద అన్నల, మేన మామల సీఎం కేసీఆర్ అండగా ఉన్నారన్నారు. అరెపల్లి ,సంకేపల్లి ,రుద్రవరం ,అనుపురం ,కొడుబుంజ ,చింతల్ టాన చీర్లవంచ మారుపక చంద్రగిరి గ్రామాల్లో కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. త్వరలో ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు వైస్ ఎంపీపీ ఆర్ సి రావు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రామ్ రెడ్డి ఏ ఎన్ సి వైస్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షులుఊర డి ప్రవీణ్ సర్పంచులు కొండపల్లి వెంకట రమణారావు ఆరేపల్లి సర్పంచ్ నవీన రాజు చింతల్ తానా సర్పంచ్ రాణి హరిచరణ్ రావు మారుపాక సర్పంచ్ స్వయంప్రభ గారు చీర్లవంచ సర్పంచ్ రంగు సత్తమ్మ రాములు చంద్రగిరి సర్పంచ్ రాజేష్ కోడు ముంజసర్పంచ్ రాజ్ కుమార్ సంకేపల్లి ఎంపీటీసీ లహరి శేఖర్ చీర్లవంచ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు దేవరాజ్ మరియు అన్ని గ్రామాల ఉప సర్పంచులు వాడు నెంబర్లు టిఆర్ఎస్ నాయకులు అన్ని గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగినది.

కాంగ్రెస్ టీమ్‌లోకి 'సునీల్ కనుగోలు' ప్రకటించిన అధిష్ఠానం

న్యూఢిల్లీ, మే 24:కాంగ్రెస్ పార్టీలో చేరడం కుదరదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చెప్పిన కొన్ని రోజులకు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. పీకే ప్రధాన అనుచరుడు, వ్యూహకర్త సునీల్ కనుగోలుకు కీలక బాధ్యతలను అప్పజెప్పింది. సునీల్ కనుగోలుకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ఛరిష్మాటిక్ నేతగా ప్రొజెక్ట్ చేసే బాధ్యతలు అప్పజెబుతారని, ఎన్నికల వ్యూహానికి సంబంధించిన బాధ్యతలు కూడా కట్టబెడతారన్న ప్రచారం చాలా రోజులుగా జరుగుతున్నదే.

తాజాగా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ కాంగ్రెస్ టాస్క్‌ఫోర్స్ –2024 టీమ్‌ను ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక ఉన్న ఈ టీమ్‌లో సునీల్ కనుగోలుకు చోటు దక్కింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షురాలు సోనియా ప్రకటించారు. సునీల్ కనుగోలుతో పాటు ప్రియాంక గాంధీ, ముకుల్ వాస్నిక్, చిదంబరం, జైరాం రమేశ్, అజయ్ మాకెన్, కేసీ వేణుగోపాల్, రణదీప్ సూర్జేవాలాకు సోనియా చోటు కల్పించారు.

రాబోయే ఎన్నికల్లో ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీ కీలక పాత్ర నిర్వహించనుంది. ఈ కమిటీలోని సభ్యులందరికీ ఒక్కో పనిని అప్పజెప్పనున్నారు. సంస్థాగత వ్యవహారాలు, మీడియా వ్యవహారాలు, ఆర్థిక వ్యవహారాలతో పాటు ఎన్నికల వ్యవహారాలు అప్పజెప్పనున్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అరెస్టులో పారదర్శకంగా వ్యవహరించాం : హోంమంత్రి

అమరావతి, మే 24: కాకినాడ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్టు విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించిందని ఏపీ హోం మంత్రి తానేటి వనిత అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసుపై ఆమె స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అనంతబాబును అరెస్టు చేసి పేదలు, బడుగు, బలహీన వర్గాల పక్షాన ప్రభుత్వం నిలిచిందని తెలిపారు.

తప్పుచేసిన వారెవరైనా సరే ఉపేక్షించేది లేదన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్సీని అరెస్టు చేశామన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు తమ రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని చూస్తున్నాయని ఆమె అన్నారు.

ప్రపంచ పటంలో అత్యుత్తమంగా కరీంనగర్‌ని నిలుపుతాం - మంత్రి గంగుల

కరీంనగర్ , మే 24:కరీంనగర్ నగరాన్ని ప్రపంచపటంలో అత్యుత్తమంగా నిలిపే విధంగా మానేర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ రూపు దాల్చనుందనీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సీఎం కేసిఆర్ ప్రత్యేక చొరవతో ఫస్ట్ ఫేజ్ లోని 4 కిలోమీటర్ల మేర 410 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని,ఇప్పటికే సర్వే పనులు ముగించుకొని పౌండేషన్ పనులు సాగుతున్నాయన్నారు. మంత్రి గంగుల కమలాకర్ హైదరాబాద్ లోని తన కార్యాలయంలో డిజైన్ కన్సల్టెన్సీ, ఎజెన్సీ, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్షించారు. ముఖ్యంగా లైటింగ్, పౌంటెన్ల ఏర్పాట్లు, డిజైన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత వేగంగా నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఇందుకోసం ప్రభుత్వం క్రుత నిశ్చయంతో ఉందన్నారు. కరీంనగర్ నగర వాసులకు అహ్లాదకరమైన ప్రాంతంగా మానేర్ రివర్ ఫ్రంట్ రూపుదాల్చనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ఐ కన్సల్టెన్సీ ప్రతినిధి వంశీ, రైనో సంస్థకు చెందిన నాయుడు, అనిల్, కునాల్లు పాల్గొన్నారు.

కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ న్యూ ఢిల్లీలో హజ్ 2022 డిప్యూటేషనిస్టుల కోసం రెండు రోజుల ఓరియంటేషన్ -కమ్ -ట్రైనింగ్

న్యూఢిల్లీ, మే 24:కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ ఈరోజు న్యూ ఢిల్లీలో హజ్ 2022 డిప్యూటేషనిస్టుల కోసం రెండు రోజుల ఓరియంటేషన్–కమ్–ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నఖ్వీ మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పారదర్శకతతో "సత్వర నిర్ణయాల అమలుకు" నిబద్ధతతో "హజ్ సబ్సిడీ రాజకీయ మోసానికి" ముగింపు పలికిందని అన్నారు. మొత్తం హజ్ ప్రక్రియలో ప్రభుత్వం చేసిన గణనీయమైన సంస్కరణలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేశాయని, రెండేళ్ల తర్వాత హజ్ యాత్ర చేసే హజ్ యాత్రికులపై అనవసరమైన ఆర్థిక భారం పడకుండా భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ఆయన చెప్పారు.

వంద శాతం డిజిటల్/ఆన్‌లైన్ హజ్ ప్రక్రియ భారతీయ ముస్లింలకు "హజ్ చేయడం సులభతరం" అనే కలను నెరవేర్చిందని ఈ ప్రక్రియ "డిజిటల్ ఇండియా"కు ఉత్తమ ఉదాహరణలలో ఒకటి అని నఖ్వీ అన్నారు.హజ్ యాత్రికుల ఆరోగ్యం శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ గణనీయమైన సంస్కరణలతో హజ్ 2022 జరుగుతోందని మంత్రి అన్నారు. మొత్తం హజ్ 2022 ప్రక్రియ భారత ప్రభుత్వం, సౌదీ అరేబియా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలతో రూపొందించడం జరిగింది. వీటిలో అర్హత ప్రమాణాలు, వయోపరిమితి, ఆరోగ్య సంబంధిత అవసరాలు మొదలైనవి ఉన్నాయి. ఈ సందర్భంగా నఖ్వీ మాట్లాడుతూ ప్రభుత్వ హజ్ సంస్కరణల్లో భాగంగా దశాబ్దాల నాటి హజ్ సబ్సిడీని రద్దు చేయడం; "మెహ్రం" (పురుష బంధువు)తో మాత్రమే హజ్ చేయడానికి మహిళలపై ఉన్న పరిమితిని తొలగించడం (దీని వలన 3,000 కంటే ఎక్కువ మంది ముస్లిం మహిళలు "మెహ్రం" లేకుండా హజ్ చేశారు. దాదాపు 2000 మంది ముస్లిం మహిళలు "మెహ్రం" లేకుండా హజ్ 2022కి వెళతారు); మొత్తం హజ్ ప్రక్రియను వంద శాతం డిజిటల్/ఆన్‌లైన్‌లో చేయడం, ఇందులో డిజిటల్ హెల్త్ కార్డ్, "ఇ?–మసీహా" ఆరోగ్య సౌకర్యం "ఈ?–లగేజ్ ప్రీ–ట్యాగింగ్" వంటివి ఉంటాయన్నారు. మక్కా –మదీనాలోని హజ్ యాత్రికులకు అక్కడ వసతి/రవాణాకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని అందిస్తుంది. 2022లో 79,237 మంది భారతీయ ముస్లింలు హజ్ యాత్రకు వెళతారని, వీరిలో 50 శాతం మంది మహిళలు ఉన్నారని నఖ్వీ చెప్పారు. పార పట్టి ? మట్టిని ఎత్తిన ? మంత్రి ఎర్రబెల్లివీరిలో 56,601 మంది భారతీయ ముస్లింలు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా 22,636 మంది ముస్లింలు హజ్ గ్రూప్ ఆర్గనైజర్స్ (హెచ్జీఓలు) ద్వారా 2022 హజ్ కోసం వెళతారు. హెచ్జీఓల మొత్తం ప్రక్రియ కూడా పారదర్శకంగా ఆన్‌లైన్‌లో చేయడం జరిగింది. దాదాపు 2000 మంది ముస్లిం మహిళలు "మెహ్రం" (పురుష సహచరుడు) లేకుండా హజ్ 2022 కోసం వెళతారు, ఈ మహిళలు లాటరీ విధానం లేకుండా హజ్‌కు వెళతారు. కరోనా కారణంగా గత రెండేళ్లుగా హజ్ యాత్ర జరగలేదు.హజ్ 2022 కోసం, యాత్రికులు అహ్మదాబాద్, బెంగళూరు, కొచ్చిన్, ఢిల్లీ, గౌహతి, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, ముంబైలోని 10 ఎంబార్కేషన్ పాయింట్ల నుండి హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా వెళ్తారని నఖ్వీ తెలిపారు. హజ్ 2022 కోసం విమానాలు జూన్ 4 నుండి ప్రారంభమవుతాయి. భారతీయ హజ్ యాత్రికులకు సహాయం చేయడానికి సౌదీ అరేబియాలో మొత్తం 357 మంది హజ్ కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ హజ్ ఆఫీసర్లు, హజ్ అసిస్టెంట్లు, డాక్టర్లు, పారామెడిక్స్‌ను నియమించనున్నారు. వీరిలో 04 మంది హజ్ కోఆర్డినేటర్లు, 33 మంది అసిస్టెంట్ హజ్ అధికారులు, 143 మంది హజ్ అసిస్టెంట్లు, 73 మంది వైద్యులు 104 మంది పారామెడిక్స్ ఉన్నారు. ఈ డిప్యూటేషన్‌లో 49 మంది మహిళలు ఉన్నారు.– 01 అసిస్టెంట్ హజ్ ఆఫీసర్, 03 హజ్ అసిస్టెంట్లు, 13 డాక్టర్లు 32 పారామెడిక్స్ కూడా ఉన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో, హజ్ డిప్యూటేషనిస్టులకు హజ్ తీర్థయాత్ర, మక్కా మదీనాలో వసతి, రవాణా, ఆరోగ్య సౌకర్యాలు, భద్రతా చర్యలు మొదలైన వాటి గురించి మొత్తం సమాచారం ఇవ్వబడుతుంది.వీరిని మక్కా (ఎన్సీఎన్టీ జోన్ అజీజియాలోని ప్రధాన కార్యాలయం శాఖలు, డిస్పెన్సరీలు ఆసుపత్రులు), మదీనా (కార్యాలయం శాఖలు, డిస్పెన్సరీలు ఆసుపత్రులు మదీనా విమానాశ్రయం) జెడ్డా విమానాశ్రయంలో నియమిస్తారు. అజీజియాలో మొత్తం 02 ఆసుపత్రులు 10 బ్రాంచ్ డిస్పెన్సరీలను ఏర్పాటు చేశారు; మక్కాలోని ఎన్సీఎన్టీ జోన్‌లో 01 బ్రాంచ్ డిస్పెన్సరీ; భారతీయ హజ్ యాత్రికులకు సరైన ఆరోగ్య సౌకర్యాలు ఉండేలా మదీనాలో 03 బ్రాంచ్ డిస్పెన్సరీలు, ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది.

పార పట్టి- మట్టిని ఎత్తిన - మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, మే 24:ఆయన జనాన్ని చూస్తే.. మంత్రి అనే విషయం కూడా మరచిపోతారు. జనంలో ఇట్టే కలిసి పోతారు. వాళ్ళలో ఒకడిగా మసలుకుంటారు. వాళ్ళతో మమేకం అయిపోతారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురించే ఈ మాటలు అన్నీ? వరంగల్ ఎంజీఎం లో సిటీ స్కాన్ ని ప్రారంభించిన అనంతరం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ లో ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబరంలో శిక్షణ పొందుతున్న వాళ్ళకి స్టడీ మెటీరియల్ అంద చేయడానికి వెళుతూ.. మార్గమధ్యంలో, పర్వతగిరి మండలం తుర్కల సోమారం గ్రామం నల్లకుంట తండా వాసులు, తమ చెరువులో పూడికతీత పనులు చేస్తున్న దృశ్యాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చూశారు. వెంటనే వాహనాన్ని ఆపి కూలీల దగ్గరకు వెళ్లారు. ఉపాధి హామీ కూలీలను ఆప్యాయంగా పలకరించారు. ఉపాధి కూలీల సమస్యలు ఎమైనా ఉన్నాయా అని అడిగారు. ఉపాధి హామీ బిల్లులు సకాలంలో వస్తున్నాయా? ఎంత కాలంగా రాలేదు? అని ఆరా తీశారు. ప్రతి రోజూ ఏ సమయం నుండి ఏ సమయం వరకు పని చేస్తున్నారు అని అడిగారు. ఆ తర్వాత వాళ్ళతో కలిసి గడ్డ పార అందుకున్నారు. పక్కనే కూలీలు వేస్తున్న మాదిరిగానే గడ్డపార వేసి, మట్టి పెళ్ళలను పెకిలించారు. తట్ట పట్టి మట్టి ఎత్తారు. దీంతో అక్కడి కూలీలు అంతా ఆశ్చర్య పోయారు. వారు తేరుకునే లోగానే మంత్రి మరో కార్యక్రమానికి బయలుదేరారు.

నిరుద్యోగులకు మెటీరియల్‌ను పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, మే 24: ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. ఇస్తారన్న ఆశ కూడా లేదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎర్రబెల్లి ట్రస్ట్ అధ్వర్యంలో తొర్రూరులో నిర్వహిస్తున్న నిరుద్యోగులకు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ శిబిరంలో మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు.

నిరుద్యోగుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీగా నోటిఫికేషన్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే లక్ష్యా 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. తాజాగా 85 వేల ఉద్యోగాల భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. గత కొన్నేండ్లుగా ఉషా దయాకర్ రావు అధ్వర్యంలో ఎర్రబెల్లి ట్రస్ట్ సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, అంబులెన్స్ లు వంటివి ఎన్నో చేశాం. అలాగే ఇప్పుడు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాం. ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

ఏపీ సీఎం జగన్ దావోస్ వేదికపై అవాస్తవాలు మాట్లాడారు : పవన్ కల్యాణ్

అమరావతి, మే 24: ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దావోస్ వేదికపై పచ్చి అబద్ధాలు మాట్లాడారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఏపీలో వాస్తవాలు ఒకటైతే దానికి భిన్నంగా విదేశిపెట్టుబడుల కోసం మాట్లాడారని ఆరోపించారు. కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో ఏపీలో బాధితులకు ఆక్సిజన్ కూడా అందించలేకపోయారని పేర్కొన్నారు. తిరుపతి ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 30మంది చనిపోయిన విషయాన్ని వేదికపై ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు.

ఏపీలో అంబులెన్సులు , ఆస్పత్రిలో చనిపోతే కనీసం మృతదేహాన్ని తరలించడానికి వాహనాలు లేవని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వం వైద్య సేవలందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కరోనా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం రూ. 11 వందల కోట్లను దారి మళ్లించారని ఆరోపించారు. రుయా ఆసుపత్రిలో పసిబిడ్డ మృతదేహాన్ని నిరుపే పేద తండ్రి బైక్ మీద తీసుకువెళ్లిన ఘటనను ప్రజలు మరిచిపోలేదని అన్నారు.

ప్రభుత్వ విధానాలు, అధికారంలో ఉన్న నాయకుల వ్యవహరిస్తున్న తీరుతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదని పవన్ కల్యాణ్ అన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో విద్యార్థినికి బంగారు పతకం : సత్కరించిన మాజీ మంత్రి

అమరావతి, మే 24: ఈనెల 20నుండి 22 వరకు అనకాపల్లిలో జై దుర్గ, జై జై దుర్గ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తెనాలి ఎన్నారై విద్యార్థిని ఫేక్ షబీనా బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? ఆంధ్రా ప్యారీస్ అంటేనే పతకాల పంట అని, విద్యార్థిని రాష్ట్ర, జాతీయ స్థాయిలోమరిన్ని పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ సీఈవో ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ శివ నారాయణ, కృష్ణారెడ్డి, సురేష్, తల్లిదండ్రులు ఉన్నారు.

పవర్ లిఫ్టింగ్ లో విద్యార్థినికి బంగారు పతకం : సత్కరించిన మాజీ మంత్రి

అమరావతి, మే 24: ఈనెల 20నుండి 22 వరకు అనకాపల్లిలో జై దుర్గ, జై జై దుర్గ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తెనాలి ఎన్నారై విద్యార్థిని ఫేక్ షబీనా బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? ఆంధ్రా ప్యారీస్ అంటేనే పతకాల పంట అని, విద్యార్థిని రాష్ట్ర, జాతీయ స్థాయిలోమరిన్ని పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ సీఈవో ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ శివ నారాయణ, కృష్ణారెడ్డి, సురేష్, తల్లిదండ్రులు ఉన్నారు.

సీఎం భగవంత్ మాన్‌ను చూసి గర్వపడుతున్నా : సీఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ, మే 24:పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌ను చూసి గర్వపడుతున్నానని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. సీఎం భగవంత్ మాన్ తలుచుకుంటే ఆరోగ్య మంత్రి చేసిన అవినీతిని కప్పిపుచ్చగలరని, కానీ అలా చేయలేదన్నారు. ఈ మేరకు సీఎం కేజ్రీవాల్ ట్వీట్ చేశారు.

"భగవంత్ మాన్?. తమర్ని చూసి ఎంతో గర్విస్తున్నా.. మీ చర్యతో నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఆమ్‌ఆద్మీని చూసి దేశం మొత్తం గర్విస్తోంది. ఈ అవినీతి గురించి ఎవ్వరికీ ఉప్పందలేదు. అటు మీడియాకు గానీ, ఇటు విపక్షానికి గానీ అస్సలు సమాచారమే లేదు. భగవంత్ మాన్ తలుచుకుంటే ఈ అంశాన్ని వెలుగులోకి తెచ్చేవారే కాదు. మంత్రి అవినీతిలో భాగం కావాలనేవారు. కానీ? సీఎం అలా చేయలేదు. మంత్రిపై చర్యలు తీసుకున్నారు " అంటూ సీఎం కేజ్రీవాల్ ట్వీట్ చేశారు.

పంజాబ్ ఆరోగ్య మంత్రి విజయ్ సింగ్లాను అవినీతి నిరోధక శాఖ మంగళవారం అరెస్ట్ చేసింది. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆయన్ను పదవి నుంచి తొలగించారు. ఆయన్ను వెంటనే అరెస్ట్ చేయాలని సీఎం ఆదేశించడంతో? ఏసీబీ వెంటనే విజయ్ సింఘాల్‌ను అరెస్ట్ చేసింది.

ఈ విషయంపై సీఎం భగవంత్ మాన్ స్పందించారు. మంత్రి విజయ్ సింఘాల్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఆయన్ను కేబినెట్ నుంచి తొలగించాను. కఠినమైన నిర్ణయాలు తీసుకున్నా. ఆయనపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశా. తన శాఖలో ఆయన అవినీతికి పాల్పడ్డారు. అవినీతికి పాల్పడినట్లు ఆయన అంగీకరించారు కూడా. తమ ప్రభుత్వం అవినీతిని ఏమాత్రం ఉపేక్షించదు అని సీఎం భగవంత్ మాన్ స్పష్టం చేశారు.

భువనేశ్వర్ శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా జలాధివాసం

తిరుపతి, మే 24: ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ మంగళవారం నిర్వహించారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రణయనం, కలశారాధన, ఉక్తహోమాలు, చతుర్దశ కలశ స్నపనం జరిపించారు. అనంతరం శ్రీవారి విగ్రహానికి జలాధివాసం , కుంభారాధన, ఉక్త హోమాలు చేపట్టారు.

సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు కలశారాధన, విశేష హోమాలు, వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సలహా కమిటీ అధ్యక్షుడు దుష్యంత్ కుమార్, డిప్యూటీ ఈవో గుణభూషణ్‌రెడ్డి, టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి విజయసారథి, వైఖానస ఆగమ సలహాదారు విష్ణుబట్టాచార్యులు, ఏఈవో దొరస్వామి నాయక్, సూపరింటెండెంట్ మల్లికార్జున, అర్చకులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ములుగు డీపీఆర్‌వోకు గాయాలు

ములుగు, మే 24: ములుగు డీఆర్‌వో ప్రేమలత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విధులకు హాజరయ్యేందుకు మంగళవారం హనుమకొండ నుంచి ములుగుకు వస్తుండగా ఆమె ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురయింది.

ములుగు జిల్లా కేంద్రం పరిధిలో ప్రేమ్‌నగర్ వద్ద వడ్లలోడు ట్రాక్టర్ ఒక్కసారిగా యూ టర్న్ తీసుకోవడంతో వెనుక వస్తున్న కారు ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈసంఘటలో డీపీఆర్‌వో ఎడమ చేయి విరిగింది. ములుగు ఏరియా వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం ఆమెను వరంగల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఖమ్మంలో గిరిజన భవన్‌ను ప్రారంభించిన మంత్రులు

ఖమ్మం, మే 24:గత పాలకులు ఖమ్మం జిల్లాకు చేసిందేమీ లేదు. బడుగుల నోట్లో మట్టి కొట్టాలని రాజకీయ వలస పక్షులు వస్తున్నాయని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ క్యాంపులో రూ.1.10 కోట్లతో నిర్మించిన గిరిజన భవన్‌ను గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి పువ్వాడ ప్రారంభించారు.

అనంతరం ముఖ్యమంత్రి గిరివికాస పథకం కింద జిల్లా వ్యాప్తంగా మంజూరైన 243 మందికి బోర్ వెల్స్, ట్యూబ్ వెల్స్–61 ఆయా లబ్ధజదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ గురుకులాలు పని చేస్తున్నాయి. రాష్ట్రంలో రెండో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ను రఘునాథపాలెంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

అలాగే నీట్ కోచింగ్ కూడా ఇక్కడే ఇస్తామని స్పష్టం చేశారు. అడిగిన వెంటనే సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లాకు మెడికల్ కాలేజీ ఇచ్చారు. త్వరలో సీఎం కేసిఆర్ చేతుల మీదుగా మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేస్తామన్నారు. కేటీఆర్ దావోస్ పర్యటనతో తొలిరోజే రాష్ట్రానికి రూ. 1000 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పథంలో ముందుకు దూసుకెళ్తుందన్నారు.



వెంకటపూర్-రగుడు బై పాస్ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, మే 24:(నేటినిజం ప్రతినిధి):వెంకటపూర్-రగుడు బై పాస్ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రహదారులు, భవనాల శాఖ ఇంజనీర్ లను ఆదేశించారు.

మంగళవారం ఐడి ఓసీ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జిల్లాలో రహదారులు, భవనాల శాఖ పనుల ప్రగతి పై ఆ శాఖ అధికారులతో సమీక్షించారు.రగుడు - ఎల్లమ్మ జంక్షన్ బై పాస్ విస్తరణ, అభివృద్ధి పనులు ఆశించిన వేగంగా జరగడం లేదని .... పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

ఎల్లారెడ్డి పేట లో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. అలాగే ఎల్లారెడ్డిపేట - మరిమడ్ల గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న నాలుగు బ్రిడ్జి పనులను తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు .చందుర్తి- మోత్కూరావు పేట, జిల్లెళ్ల- ముస్తాబాద్ ల మధ్య రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలుగా అటవీ శాఖ అనుమతులు త్వరగా వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఫోన్ లో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.మానాల- మరి మడ్ల రోడ్డు నిర్మాణ పనులు కు వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు.అలాగే జిల్లాలో నిర్మాణంలో ఉన్న అన్ని పనులను అగ్రిమెంట్ మెంట్ ప్రకారం వేగంగా పూర్తి చేయాలన్నారు.సమావేశంలో అర్ అండ్ ఈ ఈ కిషన్, డీఈ ఈ శాంతయ్య, ఎఇ ఎ ఈ ఈ కిరణ్ లు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం.. టిటిడి పాలకమండలి సభ్యుడు అశోక్

తిరుపతి సిటీ, మే 24 తిరుమల శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని టీటీడీ పాలకమండలి సభ్యుడు పోకల అశోక్ కుమార్ అన్నారు. ఇవ్వాల (మంగళవారం) శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్లు వద్ద ఉన్న టీటీడీకి చెందిన శ్రీకృష్ణదేవరాయల సదన్ తో పాటు కళ్యాణకట్టను పరిశీలించారు. ఈసందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సేవలు, సౌకర్యాలను అధికారులను అడిగితెలుసుకోవడం జరిగిందన్నారు. దూరప్రాంతాల నుంచి కాలినడకన వచ్చే భక్తులకు టీటీడీ మెరుగైన సేవలు అందిస్తోందని వివరించారు.

శ్రీవారి మెట్టు మార్గంలో రోజుకు 5వేల నుండి 10వేల మంది దాకా కాలినడకన చేరుకోవడం జరుగుతుందన్నారు. భక్తులు కాలకృత్యాలుతీర్చుకోవడంతోపాటు స్నానాలు చేసి, విశ్రాంతి తీసుకునేందుకు శ్రీవారి మెట్లు ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయల వసతి సముదాయం అందుబాటులో ఉందన్నారు. క్రమంగా తిరుమలకు భక్తులు పెరుగుతున్నందున గదులు, మరుగుదొడ్లు అవసరమని గుర్తించినట్టు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో వరలక్ష్మి. సూపరింటెండెంట్ మునిచంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

కెమెరా కన్ను ద్వారా వారసత్వ కట్టడాలకు ఓ నివాళి

హైదరాబాద్‌లో జరిగిన ఫోటోగ్రఫీ ప్రదర్శనలో తన కాఫీ టేబుల్ బుక్ ద్వారా భారతదేశంలో అత్యంత అందమైన వారసత్వ కట్టడాలను ప్రదర్శిస్తోన్న అంబరీష్ పిట



హైదరాబాద్, మే 24: హైదరాబాద్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ అంబరీష్ పిట్టి. తన నూతన ప్రాజెక్ట్ ద్వారా తన ఫోటోగ్రఫీ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. దీనిలో భాగంగా 'వితవుట్ ఏ మ్యాప్' అంటూ వినూత్నమైన కాఫీ టేబుల్ బుక్‌ను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారు. అత్యంత అందమైన ఆకాశం, మేఘాలను తెరగా ఉపయోగించి తాను తీసిన భారతదేశంలోని పలు వారసత్వ కట్టడాలను ఆయన ఈ కాఫీ టేబుల్ బుక్‌లో ప్రదర్శించారు. ఈ కాఫీ టేబుల్ బుక్‌ను హైదరాబాద్ నగరంలోని కళాకృతి ఆర్ట్ గ్యాలరీలో 03 జూన్ 2022 వరకూ ప్రదర్శనకు అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శనను తెలంగాణా రాష్ట్ర నగరాభివృద్ధి, పురపాలక వ్యవహారాల శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ అర్వింద్ కుమార్ ప్రారంభించారు. ఈ పుస్తకాన్ని తెలంగాణా ఏడీజీ పోలీస్ శ్రీమతి శిఖా గోయల్, శ్రీ విజయ్ కుమార్, ఐపీఎస్, ఏడీజీ పోలీస్, తెలంగాణా ఆవిష్కరించారు.దాదాపు రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన పురాతన ఇంటిలో పెరగడం చేత అంబరీష్‌కు ఆనాటి కట్టడాల వైభవం పట్ల ఆసక్తి ఎక్కువ. అంతేకాదు, ఆకాశం, మేఘాలంటే అమిత ఇష్టం. సంస్కృతి, సంప్రదాయాల పట్ల తన ఆసక్తికి తగినట్లుగా తన ప్రాజెక్ట్ ఉండాలనుకున్న ఆయన తన ప్రదర్శనలోని చిత్రాలను ఆ రీతిలోనే మలిచారు.ఈ ప్రదర్శన గురించి అంబరీష్ మాట్లాడుతూ " కళాకృతి ఆర్ట్ గ్యాలరీ వద్ద ఈ ప్రదర్శన నిర్వహించే అవకాశం లభించడాన్ని ఓ గౌరవంగా భావిస్తున్నాను. 'వితవుట్ ఏ మ్యాప్' అనేది నా హృదయానికి అతి దగ్గరగా ఉన్న ప్రాజెక్ట్. నా అభిరుచి, నైపుణ్యం దీని సృష్టిలో జోడించాను. ఫోటోగ్రఫీలో ఓ కెమిస్ట్రీ ఉందని నేను నమ్ముతుంటాను. ఈ పుస్తకంలో ప్రతి ఫోటో తీయడానికి ఎంతో శ్రమించాను. నా చుట్టూ పాత భవంతులు, నిర్మాణ శైలి ఉండటం చేత వాటిని అంత వైవిధ్యంగా ఎలా నిర్మించారో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉండేవాడిని. ఈ కాఫీ టేబుల్ బుక్ ద్వారా , వీక్షకులను ఆ కాలానికి తీసుకువెళ్లే ప్రయత్నం చేశాను. ఈ వారసత్వ కట్టడాలు మన సంస్కృతిలో అంతర్భాగం. మన చుట్టూ ఉన్నప్పటికీ మనం మరిచిపోయిన అందాన్ని ముందుకు తీసుకువచ్చే ప్రయత్నమిది" అని అన్నారు.

2022-2024 సంవత్సరంకుగానూ అక్రిడిటేషన్‌ల జారీకి పాత్రికేయుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

-అర్హులైన పాత్రికేయులు ఆన్లైన్ లో మాత్రమే దరఖాస్తులు సమర్పించాలి

-జూన్ 4 వ తేదీ దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు

-సహాయ సంచాలకులు, అబ్దుల్ కలీమ్

కరీంనగర్ , మే 24:జిల్లాలో 2022-24 సంవత్సరానికి గానూ రెండేండ్ల వ్యవధి గల అక్రిడిటేషన్ కార్డు ల జారీకి పాత్రికేయుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సహాయ సంచాలకులు, అబ్దుల్ కలీమ్ ఒక ప్రకటనలో తెలిపారు.2019 సంవత్సరంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు జూన్ 30 వ తేదీ నాటికి ముగుస్తున్న దృష్ట్యా కొత్తగా అక్రిడిటేషన్ కార్డుల జారీకి అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని జర్నలిస్టులు సమాచారశాఖ ఆన్లైన్ వెబ్ సైట్

ipr.telangana.gov.in/ ను సందర్శించి మెనూ క్రింద చూపించే Media Accreditation లింక్ ను క్లిక్ చేసి జర్నలిస్ట్ లకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. ఆన్లైన్ అప్లికేషన్ ఫారం లో అడిగిన ఫోటోలను, డాక్యుమెంట్ లను జత చేయాలన్నారు. అప్లోడ్ అనంతరం మేనేజింగ్ మెంట్ ఓరిజినల్ లెటర్ తో సహా అప్లికేషన్ ను జూన్ 4 వ తేదీ లోగా సహాయ సంచాలకులు, జిల్లా పౌర సంబంధాల అధికారి కరీంనగర్ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.ఆన్లైన్ లో దరఖాస్తుల స్వీకరణ కు జూన్ 4 వ తేదీ తుది గడువు అని అయన తెలిపారు. జిల్లాలోని అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానికి మీడియా జర్నలిస్ట్ లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ఆరోగ్య రికార్డుల నిర్వహణకు ఏబిహెచ్ఏ మొబైల్ అప్లికేషన్‌ను ఆధునీకరించిన నేషనల్ హెల్త్ అథారిటీ

న్యూఢిల్లీ, మే 24:ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబిహెచ్ఏ) మొబైల్ అప్లికేషన్‌ను పునర్వ్యవస్థీకరించి ప్రారంభించినట్లు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబిడిఎమ్) ను ప్రధాన పథకం గా అమలు చేస్తున్న నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్ హెచ్ ఏ) ప్రకటించింది. గతంలో ఎన్ డీహెచ్ఎం హెల్త్ రికార్డ్స్ యాప్‌గా అందుబాటులో ఉన్న ఏబిహెచ్ఏ యాప్ ఇప్పుడు గూగుల్ ప్లే స్టోర్ లో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది. ఇప్పటికే 4 లక్షలకు పైగా వినియోగదారులు యాప్ ను డౌన్‌లోడ్ చేసుకున్నారు . పునర్వ్యవస్థీకరించి ఏబిహెచ్ఏ యాప్ అదనపు సేవలు అందించి, వినియోగదారు ఇంటర్‌ఫేస్ సౌకర్యాన్ని అందిస్తుంది. యాప్ ను వినియోగించేవారు తమ ఆరోగ్య రికార్డులను ఎప్పుడైనా, ఎక్కడైనా నవీకరించబడిన సౌకర్యం ద్వారా పొందేందుకు వీలుగా నవీకరించబడిన యాప్ ద్వారా పొందేందుకు దీనిలో సౌకర్యాలు కల్పించారు. ఇప్పటికే ఏబిహెచ్ఏ యాప్ కలిగి ఉన్న నియోగదారులు తమ మునుపటి యాప్ వెర్షన్‌లను కూడా తాజా వాటికి అప్‌డేట్ చేయవచ్చు.

ఏబిహెచ్ఏ మొబైల్ అప్లికేషన్ ఒక వ్యక్తిని ఏబిహెచ్ఏ చిరునామాను (బీబవతీనిజీఎవఏజీఎటఎ) సృష్టించడానికి వీలు కల్పిస్తుంది. 14 అంకెలతో యాదృచ్ఛికంగా రూపొందించబడిన ఏబిహెచ్ఏ నంబర్‌తో లింక్ చేయబడే వినియోగదారు పేరును సులభంగా గుర్తుంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఏబిడిఎమ్ హెల్త్ సౌకర్యంలో వినియోగదారుడు తన ఆరోగ్య రికార్డులను అనుసంధానం చేసి వాటిని వారి స్మార్ట్‌ఫోన్‌లలో వాటిని వీక్షించడానికి మొబైల్ అప్లికేషన్ అనుమతిస్తుంది. ఏబిడిఎమ్ నెట్‌వర్క్ లో ప్రతి ఒక్కరూ తమ డయాగ్నస్టిక్ రిపోర్ట్‌లు, ప్రిస్క్రిప్షన్‌లు, కో విన్ టీకా సర్టిఫికేట్ మొదలైన డిజిటల్ హెల్త్ రికార్డ్‌లను పొందుపరచుకోవచ్చు. సదరు వ్యక్తి అనుమతించిన తరువాత అన్ని రికార్డులను ఏబిడిఎమ్ కంప్లైంట్ హెల్త్ లాకర్‌లలో పొందుపరిచిన శారీరక ఆరోగ్య రికార్డులను స్వీయ-అప్‌లోడ్ చేయడానికి అప్లికేషన్ అనుమతిస్తుంది.

ఏబిహెచ్ఏ మొబైల్ అప్లికేషన్‌లో వ్యక్తిగత వివరాలను సవరించడం, లింక్ చేయడం మరియు ఏబిహెచ్ఏ చిరునామాతో ఏబిహెచ్ఏ నంబర్ (14 అంకెలు)ని అన్‌లింక్ చేయడం వంటి నూతన సౌకర్యాలను కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. ముఖ ప్రామాణీకరణ / వేలిముద్ర/ బయోమెట్రిక్ ద్వారా లాగిన్ అయ్యే వీలు కల్పించడం, వేగంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం ఏబిడిఎమ్ పొందేందుకు ఖిఖీ కోడ్‌ని స్కాన్ సౌకర్యం లాంటి ఇతర సౌకర్యాలు కూడా త్వరలో విడుదల చేయబడతాయి.

ఏబిహెచ్ఏ మొబైల్ యాప్ ప్రయోజనాలను నేషనల్ హెల్త్ అథారిటీ సీఈఓ డాక్టర్ ఆర్.ఎస్.శర్మ వివరించారు. "పౌరులు తమ ఆరోగ్య సంబంధిత రికార్డులను భద్రపరుచు కొనేందుకు ఏబిహెచ్ఏ యాప్ ఉపయోగపడుతుంది. రోగులు వారి ఆరోగ్య రికార్డులను వారి ఏబిహెచ్ఏ చిరునామా సహాయంతో సెకన్లలో చూసేందుకు అవకాశం కలుగుతుంది. ఇది వారికి అనేక విధాలుగా సాధికారత కల్పిస్తుంది. ఇది వారి ఆరోగ్య చరిత్రను ఒకే వేదికలో భద్రపరుచుకుని అవసరమైనప్పుడు ఆరోగ్య రికార్డులను ఎప్పుడైనా మరియు ఎక్కడైనా చూడవచ్చు. ఆరోగ్య రికార్డులు కనిపించకుండా పోయాయని ఆందోళన చెందనవసరం ఉండదు. వాటిని అవసరమైన వారితో పంచుకోవచ్చు. డిజిటల్ విధానంలో జరిగే సమాచార వల్ల మెరుగైన వైద్య పరమైన నిర్ణయం తీసుకోవడానికి అంతరాయం లేకుండా వైద్య సంరక్షణ అందించేందుకు యాప్ సహకరిస్తుంది" అని డాక్టర్ శర్మ వివరించారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబిహెచ్ఏ) మొబైల్ యాప్ (గతంలో ఎన్ డీహెచ్ఎమ్ హెల్త్ రికార్డ్స్ లేదా పీహెచ్ఆర్ యాప్ అని పిలుస్తారు) ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదా https://play.google.com/store/apps/details?id=in.ndhm.phr లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏబిహెచ్ఏ మొబైల్ యాప్ తెలుగు వెర్షన్ త్వరలో విడుదల అవుతుంది.

త్వరలోనే కొత్త పింఛన్లు

హైదరాబాద్, మే 24:కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈనెలఖారు లేదా వచ్చేనెల మొదటి వారంలో పింఛన్లు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేశారు. సోమవారం అల్వాల్ డివిజన్‌లోని హరిజన బస్తీలో స్థానిక కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్యలు తెలుసుకున్నారు. పలువురు తమకు ఇండ్లు కట్టుకోవడానికి సాయం చేయాలని కోరగా..ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ.. సొంత స్థలం ఉన్నవాళ్లకు ప్రభుత్వం రూ.3 లక్షల ఇస్తోందని, అందుకు సంబంధించి బడ్జెట్ ఇప్పటికే విడుదల చేసినట్లు చెప్పారు. ఇక స్థలం లేని పేదవాళ్లు దరఖాస్తు చేసుకుంటే డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. 4,500 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే వాటిని కూడా కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో మచ్చబొల్లారం, వెంకటాపురం డివిజన్ల కార్పొరేటర్లు జితేంద్రనాథ్, సబితాకిశోర్, మున్సిపల్ డీసీ నాగమణి, సీఐ గంగాధర్, తహసీల్దార్, ఈఈ, ఏఈఈ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ, రోడ్ల ఏర్పాటుకు హామీ

ప్రజాదర్బార్‌కు వచ్చిన కొంతమంది స్థానికులు రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ఇప్పటికే చాలా కాలనీల్లో డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అక్కడ రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇక డ్రైనేజీ పనులు పూర్తికాని ప్రాంతాల్లో వెంటనే పూర్తిచేసి తర్వాత రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వెంకటసాయి నగర్ డ్రైనేజీలు పొంగి ఇండ్లల్లోకి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా.. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడు డ్రైనేజీ పనుల కోసం రూ.42 లక్షల మంజూరు చేయించారు. ఇక చాకలి బస్తీలో నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తేగా నల్లాలు ఏరాటు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

రెండు,మూడు రోజుల్లో నీళ్లు వస్తాయిని, వాటిని వృథా చేయకుండా వాడుకోవాలని ఆయ న చాకలిబస్తీ వాసులకు సూచించారు. ఇక హరిజన బస్తీలో ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నా వాటర్ బిల్లు అడ్డగోలుగా వస్తోందని స్థానికులు ఆయనకు చెప్పగా.. నీళ్లు పూర్తి ఫ్రీగా వస్తాయన్నారు. అలా కాకుండా బిల్లు వస్తున్నవారి సమస్యను పరిష్కరించేందుకు రేపు బస్తీలో క్యాంపు ఏర్పాటు చేసి సమస్యలు తీర్చాలని ఆయని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్‌లో దోమల బెడద ఎక్కువగా తీవ్రంగా ఉందని స్థానికులు మొరపెట్టుకోగా.. చెరువుల్లో మురుగునీరు కలువకుండా చర్యలు చేపట్టామని, త్వరలోనే సమస్య పరిష్కారమైన దోమల బెడద తప్పుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మహిళా సంఘాలకు విస్తరాకుల మిషన్లు

హరిజన బస్తీలోని మహిళా సంఘం మహిళలు తమ కు ఉపాధి చూపాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఆయన ఏం సహాయం కావాలని అడగ్గా.. విస్తరాకుల మిషన్లు ఇస్తే వందలమంది మహిళలకు ఉపాధి లభిస్తుందని చెప్పడంతో ఆయన 4 విస్తరాకుల మిషన్లు ఇచ్చేందుకు అంగీకరించారు. వాటితో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

హరిజన బస్తీలో జిమ్

ప్రజాదర్బార సందర్భంగా హరిజన బస్తీకి చెందిన కొందరు యువకులు తమకు ఓపెన్ జిమ్ కావాలని ఎమ్మెల్యేను కోరారు. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. స్థలం ఉంటే తన సొంత నిధులు రూ.5 లక్షలు మంజూ రు చేస్తానని, యువకులు తమకు కావాల్సిన జిమ్ పరికరాలు తెప్పించి ఏర్పాటు చేసుకోవాలని సూచించడంతో యువకులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో అద్భుతంగా వైద్యరంగం అభివృద్ధి : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, మే 24:సీఎం కేసీఆర్ దిశానిర్దేశం, మంత్రి హరీశ్‌రావు పనితనంతో రాష్ట్రం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో వైద్యరంగం అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో రూ.2.14కోట్ల విలువైన కొత్త సిటీస్కాన్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిటీస్కాన్ మిషన్ పనితీరు తదితర వివరాలపై సూపరింటెండెంట్, టెక్నీషియన్స్‌ను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం వరంగల్‌ను హెల్త్‌హబ్‌గా ప్రకటించిందని, హైదరాబాద్ తర్వాత ఆ స్థాయి వైద్యసదుపాయాలు వరంగల్‌లో ఏర్పాటవుతున్నాయన్నారు. ఈ సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కరోనా సమయంలో ఎంజీఎం వైద్యులు, సిబ్బంది చేసిన సేవలు మరువలేనివని, అదే తరహాలో ఇక్కడ వైద్యసేవలు నిరంతరం అందాలని ప్రజలతో పాటు ప్రభుత్వం కోరుకుంటుందని చెప్పారు. అందుకు తగ్గట్లుగా ఎంజీఎం డాక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని, అందుకే ఎంజీఎంలు అత్యవసర, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర విభాగంలో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ ద్వారా అత్యవసర చికిత్సలు అందించేందుకు వీలవుతుందన్నారు.

ఇప్పటికే ఆసుపత్రులో ఎన్నో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. పాత సెంట్రల్ జైలు స్థలంలో రూ.1100కోట్లతో 24 అంతస్తుల అత్యాధునిక మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరలోనే వరంగల్‌లో ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారన్నారు. వీరి వెంట కమిషనర్ శ్యామ్ సుందర్ రావు టి ప్రపంచస్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, కలెక్టర్ గోపి, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వలపదాసు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పంట కాలువలను పనులను పర్యవేక్షించిన - మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి

రాజన్న సిరిసిల్ల, మే 24:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలో పంట కాలువ పూడికతీత పనులను మంగళవారం కౌన్సిలర్లు అధికారులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి పర్యవేక్షించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కి వచ్చే భక్తులకు అక్కడ ఏర్పాటు చేసుకున్న షాపు యజమానులకు ప్రజలకు వర్షం పడితే రోడ్డు మొత్తం నీటితో రోడ్డు బురదమయం అవుతుందని వర్షం నీరు షాప్ లోకి వస్తుందని దీనివల్ల టెంపుల్ కి వచ్చే భక్తులకు గుడి ముందు ఉన్న షాప్ యజమానులకు ప్రజలకు ఇబ్బంది అవుతుందని గత ఎండాకాలంలో అంబేద్కర్ వద్దగల డ్రైనేజ్ నుండి గుడి ముందర వరకు డ్రైనేజీ లో పేరుకుపోయిన 6 ఫిట్ల ల వరకు చెత్తాచెదారాన్ని తొలగించి నీరు నిలువకుండా ఉండకుండా చేయడం జరిగిందని రానున్న వర్షాకాలంలో దృష్టిలో పెట్టుకొని 15 ఫైనాన్స్ నిధుల నుండి దాదాపు 15 లక్షల రూపాయలు కేటాయించుకుని ఎంగేజ్ లేబర్ లతో పంట కాలువ పూడికతీత పనులను గత 3 మూడు రోజుల నుండి ప్రారంభం చేసుకోవడం జరిగిందని రాఘవేంద్ర హోటల్ సులబ్ కాంప్లెక్స్ నుండి డీ ఎస్పీ ఆఫీస్ వరకు డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఆరు ఫీట్ల లోతు వరకు తొలగించడం జరుగుతుందని దీనివల్ల రానున్న వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ఉంటుందని వేములవాడ పట్టణంలో శాశ్వత డ్రైనేజి పరిష్కారానికి మొదటి ప్రతిపాదనగా 20 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి మురికి కాల్వల శాశ్వత పరిష్కారం కొరకు ఎమ్మెల్యే రమేష్ బాబు రాష్ట్ర మంత్రి కేటీఆర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగిందని త్వరలోనే నిధులు మంజూరై ఆ పనులను కూడా ప్రారంభం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని రానున్న వర్షాకాలంలో వర్షం పడితే వరదల వల్ల ప్రమాదాలు జరగకుండా మురికి నీరు ఇళ్లలోకి రోడ్డు పైకి రాకుండా ప్రజలకు, వాహనదారులకు, ఓ శ్రవణ్ కుమార్ , కౌన్సిలర్లు కొండ నర్సయ్య పావని , కుమ్మరి శీను శిరీష, మారం కుమార్ తదితరులు ఉన్నారు

అక్రిడిటేషన్‌ల జారీకి పాత్రికేయుల నుండి దరఖాస్తులు ఆహ్వానం..!

- ఆన్లైన్‌లో మాత్రమే దరఖాస్తులు సమర్పించాలి.

-దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ. జూన్ 4.

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

సంగారెడ్డి, మే 24 (నేటి నిజం ప్రతినిధి) 2022-24 సంవత్సరానికి గాను రెండేండ్ల కాలవ్యవధికి అక్రిడిటేషన్ కార్డుల జారీకి పాత్రికేయుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

అక్రిడిటేషన్ కార్డుల గడువు జూన్ 30 వ తేదీతో ముగుస్తున్న దృష్ట్యా కొత్త గా అక్రిడిటేషన్ కార్డు ల జారీకి అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లాలోని జర్నలిస్టులు ఈనెల 25 నుండి సమాచారశాఖ ఆన్లైన్ వెబ్ సైట్ ష్టబిబిజూబ:/తిజూతీ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని/ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సంబంధిత వెబ్ సైట్ కు వెళ్లి అక్రిడిటేషన్ లింక్ ను క్లిక్ చేసి జర్నలిస్ట్ లకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. ఆన్లైన్ అప్లికేషన్ ఫారం లో అడిగిన సమాచారాన్ని భర్తీ చేస్తూ ఫోటోలను, డాక్యుమెంట్ లను జత చేయాలన్నారు.

మొదటి విడత ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ కు జూన్ 4 తుది గడువని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 239 మేరకు అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా లోని అర్హులైన జర్నలిస్టులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి బస్టాప్‌లకు ఎలక్ట్రిక్ వాహనాలు

హైదరాబాద్, మే 24:తెలంగాణ ఆర్టీసీ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి సమీపంలోని బస్టాప్‌లకు ప్రయాణికులను ఉచితంగా చేరవేసేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. అల్వా హోటల్, రేతిఫైల్ బస్టాండ్, బ్లూసీ హోటల్ ఎదురుగా ఉండే ఉప్పల్ బస్టాప్, మెట్టుగూడ, చిలకలగూడ, గాంధీ ఆసుపత్రివైపు వెళ్లేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆర్టీసీ ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించిన సమాచారాన్ని రైల్వే స్టేషన్‌లో ఇరువైపులా ఉన్న ప్లాట్‌ఫామ్స్‌పై ఏర్పాటు చేస్తారు. ప్రయాణికులు రైలు దిగగానే వాటి వద్దకు వెళ్లి ఎక్కడికి వెళ్లాలో చెబితే బ్యాటరీ వాహనాలు రప్పిస్తారు. అక్కడి నుంచి సమీపంలోని బస్టాప్‌లో వదిలిపెడతారు. మెట్రో రైలులో వెళ్లాలనుకుంటే కనుక అదే విషయం చెబితే అక్కడే దిగబెడతారు. మరోవారం పది రోజుల్లోనే ఈ ఉచిత వాహన సేవలు అందుబాటులోకి రానున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

సి సి డ్రైనేజీకి భూమి పూజ - మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి

రాజన్న సిరిసిల్ల, మే 24:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలో మంగళవారం 4 వ వార్డ్ లో కౌన్సిలర్ మారం కుమార్ ఆధ్వర్యంలో 14వ